సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం e-paper

సంకలనం : తెలుగుదేశం పార్టీ | 20 నవంబరు 2022 ఆదివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 269






వైసిపి సైకోల్లారా.. మీకు రాబోయే రోజుల్లో

## నిద్రలేని రాత్రులే!



- 2వేల నోట్లన్నీ జగన్‌రెడ్డి ప్యాలెస్ లోనే!
- సైకోలను తయారు జనంపైకి వదిలిన జగన్
- కొవ్వెక్కి కొట్టుకుంటున్న వైసిపి నేతలు!
- మీ నిర్వాకానికి అధికారులను బలిచేస్తారా?
- రాష్ట్రాన్ని తగులబెడుతుంటే చూస్తూ ఊరుకోవాలా?
- పేటీఎం బ్యాచ్ తో నన్ను తిట్టించడంకాదు...
- ధైర్యముంటే సమాధానం చెప్పండి
- వైసిపి అరాచకాలను ఎండగట్టేందుకే డిసెంబరు 1 నుంచి 'ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి'

4



డిల్లీ లిక్కర్ స్కామ్ దొంగ

## దొరికేశాడోచ్!

- క్యాసినో చీకోటి ప్రవీణ్ ఫాంహౌస్‌లో ఎ2
- అతడి ద్వారానే హవాలా సొమ్ము విదేశాలకు



5

# మహాపురుషుడి మైలురాళ్లు



## తొలి తమిళ చిత్రం

పాతాళభైరవి చిత్రంలో
ఏక కాలంలో తెలుగు,
తమిళ భాషలలో
నటించిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్థన్



## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

### స్టడీ సర్కిల్స్

పోటీ పరీక్షలు రాసే వారికి
ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి
స్టడి సర్కిల్స్ ఏర్పాటు
చేశారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


క్రమశిక్షణా పూరితమైన
అభ్యుదయ
సమాజ నిర్మాణ శక్తిగా
యువతను
మలచడం నా ఆశయం
#100YearsOfNTR #NTRLivesOn


ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?
134
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
FAIL
ప్రభుత్వ ఉద్యోగులు
ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల మీద ఆరాచకాలు పెరిగిపోయాయి. మన ప్రభుత్వం రాగానే ఉద్యోగులు నిర్భయంగా పనిచేసుకునే స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పిస్తాం.
నేడు
ప్రభుత్వ ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో వైసీపీ నేతల ఒత్తిళ్లు - అనైతిక పనులకు సహకరించకపోతే అంతే సంగతులు
ఉద్యోగులను నిట్టనిలువునా వంచించిన జగన్‌రెడ్డి

## వైసిపి సైకోల్లారా.. మీకు రాబోయే రోజుల్లో

# నిద్రలేని రాత్రులే!



- 2 వేల నోట్లన్నీ జగన్‌రెడ్డి ప్యాలెస్‌లోనే!
- సైకోలను తయారు జనంపైకి వదిలిన జగన్
- కొవ్వెక్కి కొట్టుకుంటున్న వైసిపి నేతలు!
- మీ నిర్వాకానికి అధికారులను బలిచేస్తారా?
- రాష్ట్రాన్ని తగులబెడుతుంటే చూస్తూ ఊరుకోవాలా?
- పేటిఎం బ్యాచ్‌తో నన్ను తిట్టించడంకాదు...
- ధైర్యముంటే సమాధానం చెప్పండి
- వైసిపి అరాచకాలను ఎండగట్టేందుకే 'ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి'

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

"మనం మీటింగ్ పెట్టుకుంటే తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చున్న సైకో గంటకో మంత్రితో తిట్టిస్తున్నాడు... నాపై ఎదురుదాడి చేయించడం కాదు... ధైర్యముంటే మేమడిగే వాటికి సమాధానం చెప్పండి... ఇష్టానుసారం నోరుపారేసుకుంటే మేం ఫ్రస్టేట్‌కాం... పరిపాలన చేతగాని దద్దమ్మ రాష్ట్రాన్ని తగులబెడుతుంటే చూస్తూ ఊరుకోవాలా" అని తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో టిడిపి రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం అధినేత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... వైసిపి ప్రభుత్వ అరాచకాలను ఎండగట్టేందుకే డిసెంబర్ 1వతేదీ నుంచి ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అనే పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టబోతున్నాం. రాష్ట్రాన్ని ఇష్టారాజ్యంగా దోచుకుంటున్న జగన్ అండ్ కో కు రాబోయే రోజుల్లో నిద్ర ఉండదు. ప్రజలముందు దోషులుగా నిలబెట్టి శిక్షిస్తాం... ప్రజలు మిమ్మల్ని ఛీ కొడుతున్నారు, ఇప్పటికైనా ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయండని హెచ్చరించారు.మీ నిర్వాకం వల్ల నిన్న నలుగురు ఐఎఎస్ అధికారులను కోర్టు హాలులో నిలబెట్టి వాతలుపెట్టే పరిస్థితి వచ్చింది. ఏమాత్రం సిగ్గున్న ప్రభుత్వమైనా అధికారులను బలిచేస్తుందా? నీమాటలు విని నేడు అధికారులు చిక్కుల్లోపడ్డారు. మీ కుటుంబ కంపెనీల్లో అరబిందో, హెటిరోల పెట్టుబడు లకు సంబంధించి క్విడ్ ప్రోకో ఉందని సుప్రీంకోర్టు కూడా చెప్పింది. మా మీద విమర్శలు చేస్తే భయపడే పసక్తి లేదు. గత కొద్దిరోజులుగా రాష్ట్రంలో రెండువేల నోట్లు కనపడటం లేదు. ఎక్కడికి వెళ్లాయి? అందరికీ అనుమానం ఉంది. ఇవన్నీ జగన్‌రెడ్డి ప్యాలెస్ లోకో, డిల్లీ లిక్కర్ లోకో వెళ్లి ఉంటాయని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిది ఒక ఐరన్ లెగ్... ఆయన ఎక్కడ కాలుపెడితే అక్కడ మటాష్. అభివృద్ధి చేయడం చేతగాక ఎక్కడపడితే అక్కడ బొమ్మలు వేసుకుంటున్నారు, చివరకు పట్టాదారు పాస్‌బుక్‌లు,సర్వేరాళ్లపై నీ బొమ్మ లేనా అంటూ దుయ్యబట్టారు.

### ఆంధ్రప్రదేశ్ ద్రోహి జగన్ రెడ్డి!

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాయలసీమ, ఉత్తరాంధ్ర ద్రోహి మాత్రమే కాదు...యావత్ ఆంధ్రప్రదేశ్ ద్రోహి అని చంద్రబాబునాయుడు నిప్పులు చెరిగారు. మూడు రాజధానులు కాదు ఒకే రాజధాని కావాలని ఆదోని, ఎమ్మిగనూరు ప్రజలు కోరుతున్నారు. కర్నూలులో హైకోర్టు, విశాఖలో పరిపాలనా రాజధాని కావాలని ప్రతిపక్షంలో ఉన్నపుడు జగన్ ఎందుకు అడగలేదని నిలదీశారు. అధికారపార్టీ నేతలకు కొవ్వెక్కింది, జగన్‌రెడ్డి ఊరికో సైకోను తయారుచేసి వదిలాడు. మొన్నటి వరకూ టీడీపీ నాయకులపై పడ్డారు. ఇప్పుడేమో మిగిలిన రాజకీయపార్టీల నేతలనూ వేధిస్తున్నారని తెలిపారు. న్యాయమూర్తులను ఇబ్బందులకు గురిచేసేందుకు ప్రయత్నిస్తున్నారు. తప్పు చేసిన వారు ఎంతటివారైనా తప్పించుకోలేరు. రాబోయేరోజుల్లో శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు.

### టిడిపి ఓడితే ప్రజలకు రక్షణ ఉండదు!

రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అడ్డగోలుగా దోచుకుంటున్నారు. జగన్‌రెడ్డి బాటలో వైసీపీ ప్రజాప్రతినిధులు పయనిస్తూ ఊళ్లలో సైకోల్లా తయారై అరాచకం సృష్టిస్తున్నారు. జనం మెడపై కత్తిపెట్టి,ఆస్తులు రాయించుకుంటున్నారు. బెదిరింపులకు దిగుతున్నారు. సభావేదికపైన ఉన్న అందరిపైనా కేసులు పెట్టారు. జగన్‌రెడ్డి విజ్ఞత లేకుండా ప్రవర్తిస్తున్నారు. ప్రజల హక్కుల్ని జగన్‌రెడ్డి పూర్తిగా కాలరాస్తున్నారు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారు. దీనిపై టీడీపీ పోరాటం చేస్తుంది. ఈ ఎన్నికల్లో టీడీపీ ఓడితే ప్రజలను రక్షించే శక్తి ఎవరికీ ఉండదు. వచ్చే ఎన్నికల్లో గెలిచాకే శాసనసభలో అడుగుపెడతా. పొలిటికల్గాం నా రాజకీయ రికార్డును ఎవరూ అధిగమించలేరని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.

### ఇలాంటి సైకోను జీవితంలో చూడలేదు!

జాతీయ భావంతో తెలుగుదేశం ముందుకెళ్తోంది. జాతీయ ప్రత్యామ్నాయాలను రూపొందించుకుని ముందుకెళ్తోంది.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా జవాబుదారీతనంతో వ్యవహరించిన పార్టీ తెలుగుదేశం.నా రాజకీయ జీవితంలో చాలా మంది సీఎంలను చూశాను. ఎన్నో ప్రభుత్వాలను చూశాను.. ఇలాంటి సైకోను ఎప్పుడూ చూడలేదు. అచ్చెన్నాయుడితో మొదలు పెట్టిన దాడి, అనేకమంది సీనియర్ల వరకు అరెస్టులు చేసి వేధించారు. సోషల్ మీడియాలో పోస్టు పెట్టినా అరెస్టులు చేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

### వైసిపి గూండాలకు భయపడం!

నందిగామలో నా కాన్వాయ్పైక రాళ్లేశారు. ఎవరో రాళ్లేశారని కాకమ్మ కబుర్లు చెబుతున్నారు. వైసీపీ గూండాల రాళ్లదాడులకు భయపడేవాడిని కాదు. ఏపీలో రౌడీయిజాన్ని అణచివేసిన పార్టీ టీడీపీ. కాకినాడ జిల్లాలో టీడీపీ నేత శేషగిరిరావుపై దాడి ఘటనలో చర్యలేవి? ఈ ఘటనలో పోలీసులు ఏం చేస్తున్నారు? నిందితులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? ఫ్లెక్సీ కాల్చిన ఘటనపై అంత హడావిడి చేసిన పోలీసులు..శేషగిరిరావుపై హత్యాయత్నం కేసులో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఈ ప్రభుత్వం పెట్టే ఇబ్బందులు చూసిన తర్వాత ప్రజల్లో ఆందోళన పెరిగింది. మా సభలకు యువత, మహిళలు పెద్దఎత్తున హాజరయ్యారు. ఇసుకేస్తే రాలనంతగా జనం వచ్చారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతకు ఇదే నిదర్శనం.

(మిగతా వివరాలు 5వ పేజీలో)

# డిల్లీ లిక్కర్ స్కామ్ దొంగ దొరికేశాడోచ్!

**దృష్టిమళ్లించే ప్రయత్నంలో అడ్డంగా బుక్కయిన ఎ2 ◆ చీకోటి ప్రవీణ్ ఫాంహౌస్ లో విజయసాయిరెడ్డి ◆ అతడి ద్వారానే హవాలా సొమ్ము విదేశాలకు!**

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

దొంగ ఎంత తెలివికలవాడైనా ఏదో సందర్భంలో దొరికిపోతుంటాడు. కాకపోతే కాస్త సమయం పడుతుందంతే. డిల్లీ లిక్కర్‌స్కామ్‌లో ప్రధాన సూత్రధారిగా ఉన్న ఎ2 విజయసాయిరెడ్డి హఠాత్తుగా శనివారం హైదరాబాద్ లోని ఓ ఫాం హౌస్ లో కొండచిలువతో ఆడుకుంటూ కన్పించారు. ఏదో ఆటవిడుపుగా ఇలా చేసిండొచ్చు కదా అని మీరనుకుంటే తప్పులో కాలేసినట్లే. ఆయన సరదాగా కొండచిలువను మెడలో వేసుకొని తిరుగుతున్నట్లు ట్విట్టర్‌లో పోస్టుచేసిన ఫోటోలు... హైదరాబాద్ శివార్లలో ప్రముఖ క్యాసినో నిర్వాహకుడు చీకోటి ప్రవీణ్ ఫాంహౌస్‌లో తీసుకున్నవి. క్యాసినో నిర్వహణతో పాటు ఉభయ రాష్ట్రాల్లోని ప్రముఖులకు సంబంధించిన సొమ్మును హవాలా మార్గంలో చీకోటి ప్రవీణ్ ఇతర రాష్ట్రాలు, దేశాలకు తరలించారన్న కేసులు ఎదుర్కొంటున్నారు. తాజాగా ఎ2 విజయసాయిరెడ్డి కూడా సరిగ్గా చీకోటి ప్రవీణ్ మాదిరిగానే హవాలా ద్వారా స్పెషల్ ఫ్లైయిట్లలో డబ్బు తరలించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. శనివారం ఎ2 విజయసాయిరెడ్డి చీకోటి ప్రవీణ్ ఫాం హౌస్ లో ప్రత్యక్షం కావడండో ఇప్పటివరకు ఉన్నా కాస్తో, కూస్తో డౌట్లు కూడా తొలగిపోయాయి. ఎ2 విజయసాయి యాధృచ్ఛికంగా చీకోటి ప్రవీణ్ ఫాం హౌస్ లోకి వెళ్లలేదు. ఫాం హౌస్ లో కేవలం ప్రవీణ్ మాత్రమే ఆటాడుకునే పెంపుడు కొండచిలువను ఎ2 విజయసాయి మెడలో వేసుకొని కన్పించాడు. గతంలో ఇదే కొండచిలువతోపాటు పలు పెంపుడు జంతువులతో ప్రవీణ్ ఆటలాడుకునే ఫోటోలతో పోల్చిచూసినపుడే ఇవి రెండు ఒకటేనని తేలింది. దీంతో ఎ2 విజయసాయికి, హవాలా కింగ్ చీకోటి ప్రవీణ్‌కు ఉన్న




సంబంధాలు కూడా తేటతెల్లమయ్యాయి. అంతే గాక ఈ ఏడాది జనవరిలో సంక్రాంతి సందర్భంగా మూడు రోజులపాటు గుడివాడలో మానవమృగాలు కొడాలి నాని, వల్లభనేని వంశీలతో కలిసి చీకోటి ప్రవీణ్ అండ్‌కో చట్టవిరుద్ధమైన క్యాసినో నిర్వహించారు. ఇందులో దాదాపు 200 కోట్లరూపాయలకుపైగా చేతులు మారిన విషయం రాష్ట్రప్రజలందరికీ తెలిసిందే.

## అడ్డంగా బుక్కయిన ఎ2

డిల్లీ లిక్కర్ స్కామ్ లో ప్రధాన సూత్రధారిగా ఉన్న ఎ2 విజయసాయిరెడ్డి గత వారంరోజులుగా దేశ రాజధానిలో తిరగని గడపలేదు...మొక్కని కాళ్లులేవు. నీ నిర్వాకం వల్లే నేను కూడా బుక్ అయ్యే పరిస్థితి వచ్చింది, ఈ కేసుకు సంబంధించి ఏదైనా జరగరానిది జరిగితే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరించిన నేపథ్యంలో తమను ఏవిధంగానైనా గట్టెక్కించాలంటూ ఎ2 విజయసాయిరెడ్డి డిల్లీ పెద్దలచుట్టూ తిరుగుతున్నాడు. ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ అధికారులు శరత్ చంద్రారెడ్డిని అరెస్టుచేశాక ఇక మళ్లీ చిప్పకూడు తినడానికి తాను రోజులు లెక్కపెట్టుకోవాల్సిందేనని ఎ2 ఒక నిర్ణయానికి వచ్చాడు. బేగంపేట, విజయవాడలనుంచి స్పెషల్ ఫ్లైయిట్ల ద్వారా గజదొంగ విజయసాయిరెడ్డి రకరకాల పేర్లతో భారీగా డబ్బు తరలించిన విషయంపై ఇప్పటికే పత్రికలు కోడై కూస్తున్నాయి. డిల్లీ స్కామ్ గండంనుంచి గట్టేందుకు తన బాస్ ప్రయోగించే డైవర్షన్ పాలిటిక్స్ నే ఎ2 కూడా గత కొంతకాలంగా మొదలెట్టారు. ప్రతిపక్షనేతలు, పత్రికాధిపతులపై కారుకూతలతో ట్విట్టర్ లో ప్రతిరోజూ పత్రికల్లో రాయడానికి వీల్లేని భాషలో పోస్టులు పెడుతూ అసలు వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకు విఫలయత్నం చేస్తూ వచ్చాడు. అయితే వారంరోజులుగా ఎ2 చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. డిల్లీ లిక్కర్ స్కామ్ విచారణలో భాగంగా శరత్ చంద్రారెడ్డి రెండో భార్య కనికారెడ్డి కూడా శనివారం ఈడి అధికారుల ఎదుట హాజరయ్యారు. ఈ విషయాన్ని మీడియా బయట పెట్టడంతో ఇక తనకు రోజులు దగ్గరపడ్డాయని గ్రహించిన విజయసాయి భుజాలు తడుముకుంటూ ట్విట్టర్ లోకి వచ్చేశాడు. కనికారెడ్డి విచారణకు హాజకాలేదు, ప్రచారమాధ్యమాలే తప్పుడుగా వార్తలిచ్చాయంటూ ఈసారి సంబంధిత మీడియా సంస్థల పాత్రికేయుల పేర్లను ప్రస్తావిస్తూ ఎదురుదాడి ప్రారంభించాడు. డిల్లీ లిక్కర్ స్కామ్ లో శరత్ చంద్రారెడ్డి, ఆయన భార్య పాత్ర, విచారణ అంశాన్ని మీడియా ప్రస్తావిస్తే ఎ2 ఎందుకు భుజాలు తడుముకుంటున్నారో, ఎందుకు ప్యాంటు తడుపుకుంటున్నారో చైతన్యవంతులైన ఏపి ప్రజలకు ఇంతకుమించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

# వైసిపి సైకోల్లారా.. మీకు రాబోయే రోజుల్లో నిద్రలేని రాత్రులే!

## మూడున్నరేళ్లుగా విధ్వంసమే!

మూడున్నేరళ్లలో ఏపీలో ఎంతో విధ్వంసం జరిగింది. ఇది ఏ టెర్రరిస్టులో చేయలేదు. పోలీసుల సహకారంతో ప్రభుత్వమే విధ్వంసం సృష్టించింది. అమరావతి రాజధానిగా ప్రకటించినప్పుడు ఇదే వైసీపీ అంగీకరించింది. రాజధానిగా అమరావతిని జగన్ రెడ్డి ఒప్పుకున్నాడు. అధికారంలోకి రాగానే జగన్రెటడ్డి మాట మార్చాడు. భావితరాల భవిష్యత్తున కాపాడడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. ఈ రాష్ట్రానికి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉంది. జగన్ ఎన్నిరకాలుగా ప్రయత్నించినా కుప్పంలో వైసీపీ గెలిచే ప్రసక్తేలేదు. తమిళనాడు నుంచి రౌడీలను తెచ్చి, మా కార్యకర్తలపై కేసులు పెడతారా? రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేస్తూ.. ఈ ప్రభుత్వం ముందుకెళ్తోంది.

## వ్యవసాయరంగం సర్వనాశనం

జగన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో వ్యవసాయాన్ని సర్వనాశనం చేస్తున్నారు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు ఇలా అన్నింటా కల్తీలే రాజ్యమేలుతున్నాయి. ఇక ఆక్వాకల్చర్ పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఆక్వాకల్చర్ దివాళా తీసే పరిస్థితికి చేరింది. అప్పుల్లో ఆంధ్రప్రదేశ్ రైతులు అగ్రస్థానంలో ఉన్నారు.ఆత్మహత్యలో రెండో స్థానంలో ఏపీ ఉంది. రైతు అప్పు తీర్చేందుకు ఇంటిలో ఉన్న వస్తువులు అమ్ముకోవాల్సిన దుస్థితి కల్పించారు. రైతుల పిల్లల చేతికి కంప్యూటర్ ఇచ్చి, బతుకిచ్చిన పార్టీ టీడీపీ. రైతు కుటుంబాలను నాశనం చేసిన పార్టీ వైసీపీ. టిడిపి హయాంలో ఉత్తరాంధ్ర సుజలస్రవంతిని నిర్మించాం. దానికి కొనసాగింపుగా 3వేల కోట్లుఖర్చు పెట్టి, నదుల అనుసంధానం చేయాలని భావించాం. రాయలసీమలో హంద్రీనీవాకు వేలకోట్లు ఖర్చుచేశాం.జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టుల పనులన్నీ నిలిపివేశారు.టీడీపీ అధికారంలోకివచ్చి ఉంటే.. నదుల అనుసం ధానాన్ని పూర్తి చేసేవాళ్లం.

## పెట్టుబడులు పెట్టాలంటే వాటాలివ్వాలి!

వైసిపి ప్రభుత్వంలో విద్యావ్యవస్థను సర్వనాశనం చేశారు. యూనివర్సిటీలకు రోడ్లేసే పరిస్థితి లేదు. గిరిజన యూనివర్సిటీ పరిస్థితి ఎవరికీ తెలియదు. ఇక్కడ చదివిన పిల్లలకు ఉద్యోగాలు లేవు. చదువు కుందామంటే మంచి విద్యాసంస్థలు లేవు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం లేదు. ఏపీలో పరిశ్రమలు పెట్టాలంటే జగన్‌రెడ్డి వాటా, ఎమ్మెల్యేలకు వాటా ఇవ్వాలి. టీడీపీ పాలనలో పారిశ్రామికీకరణ శరవేగంగా జరిగింది.

## జగన్ రెడ్డి తొత్తులతో వేధింపులు

ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై కేసులు పెట్టి వేధిస్తున్నారు.అయ్యన్నపాత్రుడిపై ఎన్నోకేసులు పెట్టారు. చివరకు ఆయన ఇంటిగోడను సైతం కూల్చేశారు. కోర్టులో పోరాడి అయ్యన్న విజయం సాధించారు. సోషల్ మీడియా ఇన్చార్జి విజయ్‌పై వేధింపులకు దిగారు. చిన్నపిల్లలను సైతం విచారించే పరిస్థితికి అధికారులు దిగజారారు. కొందరు పోలీసు అధికారులు జగన్‌రెడ్డి తొత్తులుగా మారి టిడిపి నేతలు, కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకున్నారు. ఎవరైతే అధికార దుర్వినియోగం చేస్తున్నారో వారందరికీ రాబోయే రోజుల్లో శిక్షలు తప్పవని చంద్రబాబునాయుడు హెచ్చరించారు.

# చంద్రన్న దిశానిర్దేశం




















# రాయబేరాలతో ఆక్వారంగాన్ని గట్టెక్కించలేరు

## యుద్ధ ప్రాతిపదికన సమస్యల పరిష్కరించండి ◆ సిఎంకు నారా లోకేష్ లేఖ

అమరావతి (చైతన్యరథం), నవంబర్ 19: గత కొంతకాలంగా సంక్షోభంలో కూరుకుపోయిన ఆక్వా రంగాన్ని ఆదుకోవాలని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఓ లేఖ రాశారు. లేఖ సారాంశం ఇలా ఉంది. మీరిచ్చిన హామీలలో ఏ ఒక్కటీ అమలు కాకపోవడమే నేటి ఆక్వారంగ సంక్షోభానికి కారణం. దేశంలోనే ఆక్వా ఉత్పత్తుల్లో ప్రథమస్థానంలో వున్న ఆంధ్రప్రదేశ్ మీ పాలనలో ఆక్వా హాలీడే దిశగా సాగుతోంది.ఆక్వా అసోసియేషన్ల పేరుతో ప్రకటనలు, మీ అంత:పుర కమిటీల రాయబేరాలు ఆక్వారంగ సంక్షోభాన్ని పరిష్కరించలేవు. రొయ్యలు పెంపకం చేపట్టే రైతుల పాలిట శాపంగా మారిన సమస్యలు యుద్ధప్రాతిపదికన పరిష్కరించినప్పుడే ఆక్వారంగానికి పూర్వవైభవం వస్తుంది. ఆక్వా పరిశ్రమకి విద్యుత్‌యూనిట్‌కు రూ.1.50కే ఇస్తానని హామీఇచ్చిన మీరు గద్దెనెక్కాక మాట తప్పారు. కంటి తుడుపుగా ప్రకటించిన విద్యుత్ రాయితీ అడ్డగోలు నిబంధనతో అందకుండా పోతోంది. మరోవైపు దాణా రేట్లు పెరిగిపోయాయి. రొయ్యలకి వ్యాధులు సోకకుండా వాడే మందుల ధరలు మండిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి



ప్రాధికార సంస్థ(ఏపీ సడా) కింద నమోదు చేసుకున్న 10 ఎకరాల్లోపు చెరువులలో రొయ్యల పెంచే రైతులకే విద్యుత్ రాయితీ వర్తించేలా జీవో ఇవ్వడం ఆక్వా రంగం పాలిట శాపంగా మారింది. పది ఎకరాలు దాటిన ఆక్వా రైతులు, ఆక్వాజోన్ పరిధిలో లేని చెరువులు,కౌలుదారులు విద్యుత్‌రాయితీ అందక.. యూనిట్ ధర రూ.3.85 పడటంతో ఎకరాకు రూ.18వేలు అదనపు భారం పడుతోంది. మరోవైపు దాణా, మందులు ధరలు పెరిగి రొయ్యల ఉత్పత్తి వ్యయం 40 శాతం పెరగ్గా, రొయ్యల ధర దారుణంగా పడిపోయింది. 350రూపాయలు వుండే 80కౌంట్ ధర 250కి దిగజారింది. వంద కౌంట్ కిలో రొయ్య ఉత్పత్తి కి రూ.270 ఖర్చవుతుంటే కనీసం రూ.200 కూడా రావడం లేదు. ఇటువంటి దుస్థితిలో ఆక్వారంగం రైతులు తీవ్రనష్టాలతో అప్పులు పాలవుతున్నారు. రొయ్యలు పెంపకం చేపట్టి అప్పులు పాలయ్యే బదులు ఆక్వా హాలీడే వైపు మొగ్గు చూపడం ఆందోళన కలిగిస్తోంది. విదేశీమారకద్రవ్యం ఆర్జించడంలో ఆంధ్రప్రదేశ్ ఆక్వారంగానిదే అగ్రస్థానం. ప్రభుత్వాలకు ఆదాయం, ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పించే ఆక్వారంగ సంక్షోభంలో పడటం ఆర్థిక వ్యవస్థకే ప్రమాదం. తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కుంటున్న ఆక్వా రంగాన్ని ఆదుకోవడానికి ఉదారంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం ఒంటెద్దు పోకడలతో కొత్త చట్టాలు తెచ్చి వేధింపులకు గురిచెయ్యడం, ఆక్వా రంగం రైతుల్ని తీవ్ర మానసిక ఆందోళనకు గురిచేస్తుంది. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికపై స్పందించి ఆక్వా రైతులందరికీ యూనిట్ విద్యుత్తును రూ.1.50 చొప్పున ఇవ్వాలి. నాణ్యమైన రొయ్య పిల్లలను సరఫరా చేయాలి. దాణా రేట్లు తగ్గేలా చర్యలు తీసుకోవాలి. పెరిగిన ఉత్పత్తి వ్యయానికి 50% కలిపి రొయ్యలకి మద్దతు ధర ప్రకటించాలని లోకేష్. ముఖ్యమంత్రికి రాసిన లేఖలో డిమాండ్ చేశారు.

## చంద్రబాబు హయాంలో స్థానిక సంస్థలకు స్వర్ణయుగం

### మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్



అమరావతి, నవంబరు 19 (చైతన్యరథం): చంద్ర బాబునాయుడు హయాంలో స్థానిక సంస్థలకు స్వర్ణ యుగం అని మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేం ద్రప్రసాద్ చెప్పారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం లో పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అధ్యక్ష తన శనివారం జరిగిన పార్టీ రాష్ట్రస్థాయి విస్తృత సమా వేశంలో ఆయన మాట్లాడారు. నరేగా కింద ఐదేళ్లలో రూ.50వేల కోట్ల నిధులు, 14,15 ఆర్థిక సంఘ నిధు లు సుమారు రూ.12 వేల కోట్ల నిధులు తీసుకువచ్చి రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు తదితర నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. జగన్‌రెడ్డి పాలనలో నరేగా, ఆర్థిక సం ఘం నిధులు రూ.8,600 కోట్లను విద్యుత్ బకాయిల పేరుతో దారిమళ్లించారని చెప్పారు. సొంత అవసరాలకు వాడుకుంటున్నారని మండిపడ్డారు. మూడున్నరేళ్లలో గ్రామాల్లో ఒక్క పనిజరగడం లేదన్నారు. అందుకే సర్పంచ్‌లు ఉద్యమాలు చేస్తున్నారని చెప్పారు. వైసీపీ సర్పంచ్‌లు కూడా రోడ్డు మీదకు వచ్చి ఆందోళన చేస్తున్నట్లు వైవీబీ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

## మీపై ఎన్నికేసులు పెట్టాలి జగన్‌రెడ్డీ?

### ● పోవడానికి మీకు గౌరవమర్యాదలు ఎక్కడివి?

### ● గుడివాడ మహిళల అరెస్టుపై లోకేష్ మండిపాటు

అమరావతి(చైతన్యరథం), నవంబర్ 19: టీడీపీ మహిళా నేతలు నిర్మల, సునీతరాణి అరెస్టు.. వైసీపీ అరాచక పాలనకు పరాకాష్ట అని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ, నారా లోకేశ్ మండిపడ్డారు. గుడివాడలో తెలుగు మహిళల అరెస్టుపై లోకేష్ స్పందిస్తూ... సీఎం జగన్, కొడాలి నాని మర్యాదలకు భంగం కలిగిందని కేసు పెట్టడం దారుణమన్నారు. కొడాలి నానికి గౌరవ మర్యాదలు ఎక్కడున్నాయి. వాటికి భంగం కలగడాని కని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వ తీరుపై శాంతి యుతంగా నిరసన తెలిపిన టీడీపీ దళిత మహిళా నేతలు అసిలేటి నిర్మల, సునీతరాణిల అరెస్ట్.. జగన్‌రెడ్డి ఫ్యాక్షన్ పాలనకి పరాకాష్ట అని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. సీఎం జగన్‌రెడ్డి, మాజీ మంత్రి కొడాలి నాని గౌరవ మర్యా దలకు భంగం వాటిల్లిందని పోలీసులు కేసు నమోదు చేయడం హాస్యాస్పదమని విమర్శించారు. 32 క్రిమి నల్ కేసుల్లో నిందితుడు, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన హంతకుడు, సొంత బాబాయ్ని చంపించిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని మండిపడ్డారు. నోటితో బూతుల వాంతులు చేసుకునే క్యాసినో కేటు కొడాలి నానికి గౌరవమర్యాదలు ఎక్కడున్నాయని నిలదీశా



రు. ఇదే చట్టం అందరికీ అమలైతే.. నాటి సీఎం చంద్రబాబుని నడిరోడ్డుపై నరికేయాలన్న ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డిపై ఎన్నికేసులు పెట్టాలని ప్రశ్నించారు. నిత్యం ప్రతిపక్షనేతలు, ప్రజాసంఘాల నేతలను దూషించే కొడాలి నానిని ఎన్నిసార్లు అరెస్టు చేయాలని మండిపడ్డారు. అక్రమంగా అరెస్టు చేసిన టీడీపీ దళిత మహిళా నేతలను తక్షణమే విడుదలచేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులు ఎదుర్కొంటున్న మహిళా నేతలకు తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందని లోకేష్ స్పష్టం చేశారు.

## మూడున్నరేళ్లలో రాష్ట్రాన్ని

# సర్వనాశనం చేసిన రావణాసురుడు

- చంద్రబాబు మాటలు వక్రీకరించిన వైసీపీ కుక్కలు
- వైసీపీ కుక్కలకు బుద్ధి చెప్పాలి
- టీడీపీ కార్యకర్తల త్యాగం వృథా కాదు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి, నవంబరు 19(చైతన్యరథం):** మూడున్నరేళ్ల రావణాసురుడి పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన శనివారం జరిగిన పార్టీ రాష్ట్రస్థాయి విస్తృతసమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలను సమస్యలు చుట్టుముట్టాయని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొందని తెలిపారు. రాష్ట్రంలో ఇతర రాజకీయ పార్టీలేవీ ఉండకూడదని, తానే శాశ్వతంగా పాలించాలనే దుష్ట ఆలోచన జగన్‌రెడ్డిదని ధ్వజమెత్తారు. మూడున్నరేళ్లలో 36 మంది టీడీపీ కుటుంబ సభ్యులను పొట్టన పెట్టుకున్నారని మండిపడ్డారు. లక్షలాది మందిని ఇబ్బందులకు గురిచేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దాడులు చేసి, అక్రమ కేసులు పెట్టి జైలు పాల్జేశారని దుయ్యబట్టారు. వైసీపీ దుర్మార్గాలపై మనమెన్ని ఫిర్యాదులు చేసినా కేసులు పెట్టకుండా వైసీపీ కండువా కప్పుకున్న పోలీసులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని నిప్పులు చెరిగారు. మనుషులు చనిపోతున్నా పట్టించుకోని పోలీసులు... రావణాసుడైన జగన్‌రెడ్డి కటౌట్ తగలబడితే మాత్రం హడావుడి చేస్తున్నారని, ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు.

### టీడీపీ కార్యకర్తల త్యాగం వృథా కాదు

టీడీపీ కార్యకర్తల కష్టం, త్యాగాలు వృథాగా పోవన్నారు. వచ్చే ఎన్నికల్లో 161 స్థానాల్లో గెలుపు మనదేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని చెప్పారు. శ్రీకాకుళంతో మొదలైన ప్రభుత్వ వ్యతిరేక తిరుగబాటు మహానాడుతో ఉధృతమై కర్నూలు జిల్లా మీదగా కొనసాగుతోందన్నారు. మన అధినేత చంద్రన్న కర్నూలు జిల్లా పర్యటనలో జన ప్రవాహంతో వైసీపీలో వణుకు మొదలైందని చెప్పారు. జగన్‌రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పలికేందుకు సిద్ధమైన ప్రజలు చంద్రన్న పర్యటనకు ఘన స్వాగతం పలికారన్నారు. వైసీపీ పని అయిపోయిందన్నారు. ఎన్నికలు ఎప్పుడొస్తాయా, జగన్‌రెడ్డిని ఎప్పుడు సాగనంపుదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. రాయలసీమ ద్రోహి చంద్రబాబు అంటూ వైసీపీ పేటీఎం బ్యాచ్ దాడికొచ్చిందని గుర్తు చేశారు. ప్రజలు వారిని తరిమికొట్టారని చెప్పారు. రాష్ట్రానికి ఐరన్ లెగ్ జగన్ రెడ్డేనన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని, అన్ని రంగాల్లో వెనక్కు నెట్టాడని మండిపడ్డారు. ఏ వర్గం ప్రజలూ నేడు సంతోషంగా లేరనితెలిపారు. ప్రజలు రోడ్ల మీదకు రావాలని పిలుపు ఇచ్చారు. మనం నాయకత్వం వహిస్తే జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

### చంద్రబాబు మాటలు వక్రీకరించిన వైసీపీ కుక్కలు

రేపుఎన్నికల్లో గెలవకపోతే చివరిఎన్నికలన్న చంద్రబాబు మాటలను వైసీపీ కుక్కలు వక్రీకరించినట్లు తెలిపారు. రాబోయేవి చంద్రబాబుకు చివరి ఎన్నికలు కాదని, ఐదుకోట్ల మంది ప్రజలు పడుతున్న బాధలకు విముక్తి కలిగించే చివరి ఎన్నికలని స్పష్టం చేశారు. ఏపీకి రాజధాని ఏదంటే చెప్పుకోలేని దుస్థితికి తీసుకెళ్లిన జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పడానికి చివరి ఎన్నికలన్నారు. ఈవయసులో చంద్రబాబు రాష్ట్రం కోసం కష్టపడుతున్నట్లు చెప్పారు. ఒక్క అవకాశం పేరుతో జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని, పాచి నోరు జగన్‌రెడ్డి రోజుకో మాట మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

### రాజకీయ ప్రయోజనాల కోసం అభివృద్ధికి ముప్పు

తన రాజకీయ ప్రయోజనాల కోసం ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలను అభివృద్ధికి దూరం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి అమరావతి రాజధాని అని తాను ఒప్పుకోలేదని జగన్‌రెడ్డిని అనమనండి, తాను ఇక్కడే ఉరేసుకుంటానని చెప్పారు. రాష్ట్రభవిష్యత్ గురించే తమ తపనంతా అని, 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు ఏపీకి మంచి భవిష్యత్ ఇవ్వాలనుకుంటున్నారని తెలిపారు. 2020 పేరుతో తెలంగాణలో అభివృద్ధి మోడల్‌ను విజయవంతంగా అమలు చేశారని గుర్తు చేశారు. ఆ మోడల్‌నే ఏపీలో అమలు చేయాలని చంద్రబాబు కష్టపడుతుంటే జగన్‌రెడ్డి కుట్రలు చేసి సర్వనాశనం చేశాడని దుయ్యబట్టారు. మన మధ్యే తగాదాలు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. స్వార్థంతో కొందరు దద్దమ్మలు వత్తాసు పలుకుతున్నారని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్ కోసం మన అధినేత చంద్రబాబు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిద్దామని పిలుపు ఇచ్చారు.

### వైసీపీ కుక్కలకు బుద్ధి చెప్పాలి

మన నాయకుడిని ఎవరైనా విమర్శిస్తే అక్కడికక్కడే మూకుమ్మడిగా బుద్ధి చెప్పాలన్నారు. చంద్రబాబు వాహనాలపై ఉద్దేశపూర్వకంగానే రాళ్లు వేస్తున్నారని చెప్పారు. మనం ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని, వైసీపీ కుక్కలు మొరిగితే మనం తొడలుగొట్టి బుద్ధి చెప్పాలన్నారు. కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపు ఇచ్చారు. అతి విశ్వాసం పక్కనపెట్టి నేటి నుంచి 18 మాసాలు కష్టపడి పనిచేద్దామని చెప్పారు. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడమే మన ధ్యేయం అన్నారు. ఇకపై వైసీపీ అనే పార్టీ కానీ, జగన్‌రెడ్డి కానీ రాష్ట్రంలో కనిపించకూడదని చెప్పారు. పార్టీ ఆదేశాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నామన్నారు. నేడు మన నాయకుడు చంద్రబాబు కొత్త కార్యక్రమం ప్రారంభిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామన్నారు. టీడీపీ గెలుపు ఖాయమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

---

# జాబు రావాలంటే బాబు రావాలన్న మాట అక్షర సత్యం

### టీడీపీ ఎన్ఆర్ఐ ఎంపవర్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఇన్‌ఛార్జి యామిని పెండ్యాల

**అమరావతి, నవంబరు 19(చైతన్యరథం):** జాబు రావాలంటే చంద్రబాబు రావాలన్న మాట అక్షర సత్యమని టీడీపీ ఎన్ఆర్ఐ ఎంపవర్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఇన్‌ఛార్జి యామిని పెండ్యాల చెప్పారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన శనివారం జరిగిన పార్టీ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో నెలకొన్న అనిశ్చితి, నిరాశలో కూరుకుపోయిన యువత భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలన్న చంద్రబాబు ఆలోచనకు ప్రతిరూపమే టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం సాధికారక కేంద్రం అని తెలిపారు. మొదటి దశ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఎంబీఏ. బీటెక్, బీబీఎం, ఎంసీఏ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. ఈ శిక్షణాతరగతులు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ జరుగుతున్నట్లు తెలిపారు. నయా పైసా ఖర్చు లేకుండా అన్ని వర్గాల వారికి శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. మున్ముందు విద్యార్థులకు వసతి కూడా కల్పిస్తామన్నారు. తనతో పాటు వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారు ఇక్కడి విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. యువత భవిష్యత్‌కు భరోసా చంద్రబాబు అని యామిని పెండ్యాల స్పష్టం చేశారు.



# ప్రభుత్వ, మంత్రుల అవినీతి బట్టయలుచేస్తున్న 'చైతన్యరథం'

### టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి

అమరావతి,నవంబరు 19(చైతన్యరథం): ప్రభుత్వ అవినీతి,మంత్రులు, ఎమ్మెల్యేల కుంభకోణాలను మన 'చైతన్యరథం' ఇపేపర్ బట్టబయలు చేస్తోందని తెలుగు దేశంపార్టీ జాతీయ అధికారప్రతినిధి గురజాల మాల్యాద్రి చెప్పారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన శనివారం జరిగినపార్టీ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌రెడ్డి తన అధికారం,సొంత మీడియాతో తెలుగుదేశం పార్టీ పై ఘోరమైన దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. సాక్షి,బులుగు మీడియాచేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి మనకంటూ ఒక మీడియా అవసరమని భావించి 'చైతన్యరథం'అనే డిజిటల్ పత్రికను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. దాదాపు 50లక్షల మందికి వాట్సప్ ద్వారా షేర్ అవుతున్నట్లు చెప్పారు. నియోజకవర్గాల్లో జరిగే కుంభకోణాలను వెలికితీసి 'చైతన్యరథం' ద్వారా ప్రజానీకానికి చేరవేద్దామన్నారు. పార్టీ కార్యక్రమాలను కేంద్ర కార్యాలయానికి చేరవేస్తే తప్పకుండా మన పత్రిక ద్వారా ప్రజల్లోకి తీసుకెళదామని చెప్పారు. అదే సమయంలో క్షేత్రస్థాయిలో ఉండేవాట్సప్ గ్రూపుల్లోకి చేరేలా చేయాల్సిన బాధ్యత నియోజకవర్గ ఇన్‌చార్జీలతేనన్నారు. తప్పుడు వార్తల్ని ప్రచురించే జగన్‌రెడ్డి సాక్షి పత్రి కను ప్రజల డబ్బుతో కొనిపించి వాలంటీర్లతో ప్రచారం చేయిస్తున్నాడని చెప్పారు. మనం కూడా అదే స్థాయిలో మన పత్రికను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని పిలుపు ఇచ్చారు.



### రాయలసీమను నాశనం చేసిన జగన్ రెడ్డి

రాయలసీమను నాశనం చేసిన జగన్‌రెడ్డి చంద్రబాబుపై విమర్శలు చేయడం చూస్తున్నామన్నారు. రాష్ట్రం ఆర్థిక కష్టాల్లో ఉన్నప్పటికీ చంద్రబాబు హంద్రీనీవాకు రూ.4,182 కోట్లు ఖర్చు చేస్తే, రాయలసీమ ద్రోహి జగన్‌రెడ్డి కావాల్సినంత బడ్జెట్ ఉండి కూడా మూడున్నర సంవత్సరాల్లో రూ.504 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు వివరించారు. ఈ జగన్‌రెడ్డిని రాయలసీమను ఉద్దరించేవాడని ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కృష్ణా జలాల్లో మిగులు జలాలు అవసరం లేదని కృష్ణా ట్రిబ్యునల్‌కు రాజశేఖర్‌రెడ్డి లేఖ రాసినట్లు తెలిపారు. జగన్‌రెడ్డి తన కేసుల కోసం కృష్ణా, గోదావరి జలాలు మొత్తం కేంద్రానికి దారాదత్తం చేశాడని చెప్పారు. బచావత్ కమిషన్ ఇచ్చిన హక్కుల్ని నాశనం చేశాడని మండిపడ్డారు. ఇంతకు మించిన రాయలసీమ ద్రోహంఇంకోటి ఉంటుందా అని ప్రశ్నించారు. రాయలసీమలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నీ తెచ్చింది తెలుగుదేశం ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. రాయలసీమ దత్తపుత్రుడు ఎన్టీఆర్, బంగారుపుత్రుడు చంద్రబాబునాయుడు అని చెప్పారు. జలయజ్ఞం పేరుతో సాగునీటి ప్రాజెక్టుల్ని, మైనింగ్ ప్రాజెక్టుల్ని మింగేసిన జగన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి ఉద్దారకులుగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇంత దారుణమైన ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు, వారి అక్రమాలను వెలికి తీసేందుకే మనం 'చైతన్యరథం' తీసుకొచ్చామని చెప్పారు. ఇప్పుడు ప్రాంతీయ చిచ్చుతో రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసేందుకు జగన్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని తిప్పి కొట్టేందుకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పని చేయాలని మాల్యాద్రి పిలుపు ఇచ్చారు.




# చంద్రబాబును సీఎం చేయాలన్నదే ప్రజాభిప్రాయం

### మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

అమరావతి, నవంబరు 19(చైతన్యరథం): రాష్ట్ర ప్రజలు అందరూ చంద్రబాబును సీఎం చేయాలన్న ఒకే అభిప్రాయంతో ఉన్నారని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు చెప్పారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శనివారం జరిగిన పార్టీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు.

జగన్‌రెడ్డి సభలకు బలవంతంగా ప్రజలను తీసుకెళ్తున్నారని, అయితే, వారు గంటకే బయటకు వచ్చేస్తున్నారని చెప్పారు. చంద్రబాబు సభలకు స్వచ్ఛందంగా ప్రజలు తరలివస్తున్నట్లు తెలిపారు.సంక్షేమం, అభివృద్ధికి పెట్టింది పేరు చంద్రబాబు అని చెప్పారు. మద్యం సొమ్ముతో మత్తెక్కి విచ్చలవిడిగా ప్రజలను జగన్‌రెడ్డి దోచేస్తున్నారని మండిపడ్డారు. నలుగురు రెడ్లు రాష్ట్రాన్నిదోచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రతిరోజు తాడేపల్లిలో అవినీతి సొమ్ము లెక్కపెట్టుకుంటున్నారన్నారు. జగన్‌రెడ్డి వచ్చిన తర్వాత 47 పథకాలను రద్దుచేశారని గుర్తుచేశారు. సంక్షేమంలో జగన్ రెడ్డి ఏదో గొప్పగా చేస్తున్నారనే భ్రమల్లో నుంచి ప్రజలందరూ బయటకు రావాలన్నారు. అసలు, సిసలు అభివృద్ధి సంక్షేమం చంద్రబాబు హయాంలోనే జరిగిందని చెప్పారు. రాష్ట్రాన్ని సమర్థంగా నడిపించగల సత్తా చంద్రబాబుకే ఉందని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు.



## కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన ఏకైక పార్టీ టీడీపీ

### టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శిష్టా లోహిత్

అమరావతి, నవంబరు 19(చైతన్యరథం): దేశంలో కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీ అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శిష్టా లోహిత్ చెప్పారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధ్యక్ష తన శనివారం జరిగిన పార్టీ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఏ పార్టీచేయని విధంగాకార్యకర్తల సంక్షేమనిధి ద్వారా సుమారు రూ.100కోట్లకు పైగా కార్యకర్తల కోసం ఖర్చు చేశారు. కరోనా లాంటి విపత్తుల సమయం లో కార్యకర్తల ఆరోగ్యమే లక్ష్యంగా న్యూట్రిఫుల్ యాప్ రూపొందించి ఆరోగ్యాన్ని పరిరక్షిస్తోందని తెలిపారు. కుటుంబ పెద్దల్ని కోల్పోయిన వారికి అండగా ఉంటున్నట్లు చెప్పారు. వారి పిల్లల చదువులకు భరోసా ఇస్తూ తోడుగా నిలుస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని శిష్టా లోహిత్ స్పష్టం చేశారు.

# జగన్‌రెడ్డి చేసే ప్రతి అరాచకంపై చర్చ జరగాలి

- దోపిడీ, కబ్జా, ఆస్తుల తాకట్టు... ఇదే జగన్‌రెడ్డి పాలన
- చంద్రబాబును గెలిపించేదుకు సిద్ధంగా ఉన్న ప్రజలు
- వైసీపీ ప్రభుత్వాన్ని కూల్చడానికి అందరి సాయం తీసుకోవాలి
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు అయ్యన్నపాత్రుడు



అమరావతి, నవంబరు 19 (చైతన్యరథం): జగన్ రెడ్డి చేసే ప్రతి అరాచకం గురించి గ్రామస్థాయిలో చర్చ జరిగేలే చూడాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం లో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధ్య క్షతన శనివారం జరిగిన పార్టీ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... జగన్ రెడ్డి పాలన అంతా దోపిడీలు, కబ్జాలు, ఆస్తుల తాకట్టుపెట్టడం, అక్రమ అరెస్టులు, వేధింపులు, కక్ష, ప్రాంతీయ విభేదాలు రెచ్చగొట్టడమే. విశాఖలో రూ. 25 వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టారు. ప్రజల భూముల్ని కబ్జా చేశారు. తప్పును తప్పని చెప్తే తప్పేంటి? తప్పుల్ని ఎత్తి చూపితే అక్రమ కేసులు పెట్టడం తప్ప జగన్‌రెడ్డి ఏం చేస్తాడు? పార్టీ కోసం ఆ మాత్రం చేయలేమా? ప్రతి జిల్లాల్లో నూ వైసీపీ నేతలు దోపిడికి పాల్పడుతున్నారు. ఆ స్కాంలు మనం బయటపెడితే వైసీపీనేతలు జైలుకెళ్లక తప్పదు. ఢిల్లీ లిక్కర్ స్కాం, దేశంలోనే అతిపెద్ద స్కాం. ఇక్కడ దోచుకున్నసొమ్ము విదేశాలకు విమానాల్లో తరలిస్తు న్నారు. పంచాయితీ నిధులు దారి మళ్లించారు. ఇళ్ల స్థలాల్లో కుంభకోణానికి పాల్పడ్డారు. ఇవన్నీ మనం ఎక్స్ పోజ్ చేయాలి. జగన్‌రెడ్డి దుర్మార్గుడు, శాడిస్ట్ రాజకీయాలు చేస్తున్నాడు. రాష్ట్రాన్ని అయిదుగురు దొంగలు దోచుకుంటున్నారు. 2019 ఎన్నికల్లో జగన్ రెడ్డి అబద్ధాలు చెప్పి గెలిచారు. మూడున్నరేళ్లలోనే అన్నివర్గాల ప్రజలు ఈ పాలన మాకొద్దంటున్నారు.

### చంద్రబాబును గెలిపించేదుకు సిద్ధంగా ఉన్న ప్రజలు

చంద్రబాబు నాయుడుని గెలిపించేందుకు ప్రజలం తా సిద్ధంగా ఉన్నారు. గెలిచేవాళ్లకే టికెట్లు ఇవ్వండి. నేను గెలవలేనని భావిస్తే నాకు టిక్కెట్టు ఇవ్వకుండా గెలిచేవారికి ఇవ్వండి. ఎవరైనా సరే పార్టీ కోసం కష్ట పడి పనిచేసేవారికే టిక్కెట్లివ్వండి. ప్రజలంతా మన వెంటే ఉన్నారు. 100కి 99శాతం మంచి వాళ్లున్న పార్టీ టీడీపీ, 99శాతం దుర్మార్గులున్న పార్టీ వైసీపీ. అలాంటి పార్టీ అధికారంలో ఉండకూడదు.

### వైసీపీ ప్రభుత్వాన్ని కూల్చడానికి అందరి సాయం తీసుకోవాలి

వైసీపీ ప్రభుత్వాన్ని కూల్చేందుకు అందరిసాయం తీసుకోవాల్సిందే. రావణవధకు వానరులు,ఉడత,రావ ణుడి తమ్ముడి సాయాన్ని కూడా రాముడు తీసుకున్నా డు. రావణున్ని వధించే శక్తి రాముడికి ఉన్నా అందరి సాయాన్ని కోరాడు. లోక కళ్యాణం కోసం అందరిని రాముడు కూడ గట్టాడు. గతంలో మాదిరిగా 3 జిల్లా లకు ఒక ఇన్‌ఛార్జ్‌ను పెట్టాలి. ఎన్నికలకు అతి తక్కువ సమయమే ఉంది. అందరూ బాధ్యతతో పనిచేయాలి. దుర్మార్గులు రాష్ట్రంలో ఉండకూడదు. టీడీపీ తిరిగి అధికారంలోకి రావాలి. చంద్రబాబు ముఖ్యమంత్రి అ వ్వాలి. మనరాష్ట్రం బాగుపడాలి. నన్ను అరెస్టు చేసిన రోజు నాకు,నా కుటుంబానికి అండగా నిలిచిన వారందరికీ కృతజ్ఞతలు.

### ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు

ప్రభుత్వ వైఫల్యాల్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు, అరెస్టులతో వేధిస్తున్నారని టీడీపీ లీగల్ సెల్ ప్రెసి డెంట్ కోసాల వెంకటేశ్వర్లు మండిపడ్డారు. ఈ సమా వేశంలో ఆయన కూడా మాట్లాడారు. ఆయన మాట లు యథాతథంగా... రైట్ టూ ఫ్రీడమ్ అండ్ ఎక్స్ ప్రెషన్ అనేది ఇండియాలో రిస్ట్రిక్షన్ రైట్. కులాలకు మతాలకు ఇబ్బంది లేకుండా మన భావప్రకటన ఉం డాలి. సోషల్ మీడియాలో ప్రశ్నించినవారిపై దాడులు చేస్తున్నారు. పోలీసుల్ని అడ్డుపెట్టుకుని ప్రవేట్ వ్యక్తు ల ద్వారా దాడులు చేయిస్తున్నారు. ఇది సమాజానికి ప్రమాదకరం. గతంలో ఎన్నడూ లేనివిధంగా టీడీపీ లీగల్ సెల్ కి వైసీపీ పాలనలో పనిబడింది. తప్పుడు కేసులు కోర్టుల్లో నిలబడటం లేదు. అందువల్ల వైసీపీ కార్యకర్తలు, గూండాలతో దాడులు చేయిస్తున్నారు. పోలీసులు చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. ఎఫ్. ఐ.ఆర్.లో ఒక సెక్షన్ ఉంటుంది, రిమాండ్ రిపోర్ట్‌లో ఇంకో సెక్షన్లు ఉంటున్నాయి. అచ్చెన్నాయుడు కేసులో ఆయన్ని రిమాండ్‌కు పంపడానికి ఆరోగ్యం సహకరిం చదు, అందువల్ల గవర్నమెంట్ ఆస్పత్రికి పంపాలని డాక్టర్లు రిపోర్టు ఇచ్చారు.కానీ, దీన్ని పోలీసులు మార్చి రిమాండ్‌కి డాక్టర్లు పంపమన్నట్లుగా మార్చారు. పోలీ సులు దుర్మార్గంగా వ్యవవహరిస్తున్నారు. ఇలాంటి వాటన్నిటిపై మనం పోరాటం చేయాలి. లీగల్ టీం అప్రమత్తంగా ఉండాలి. అరెస్టు చేసేందుకు ఎవరైనా పోలీసులు వచ్చినపుడు వీడియోలు తీసి షేర్ చేయం డి. దీని ద్వారా అక్రమ అరెస్టుల్ని కొంతవరకు అడ్డు కోవచ్చు. ఎక్కువ కేసుల్లో అరెస్టు సమాచారం ఇవ్వ కుండా ఎక్కడికి తీసుకెళ్తారో కూడా తెలిదు. అలాంట పుడు బాధితుల కుటుంబ సభ్యుల చేత సెర్చ్‌వారెంట్ పిటిషన్ దగ్గరలోని లోయర్ కోర్టులో వేయాలి. దీని ద్వారా ఇలాంటివి అడ్డుకోవచ్చు. కొన్ని చోట్ల పోలీసు లు పార్టీ నిరసన కార్యక్రమాలకు కూడా అనుమతి ఇవ్వటం లేదు. ఇలాంటివి లీగల్ సెల్ దృష్టికి తీసు కురావాలని కోసాల వెంకటేశ్వర్లు కోరారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఎన్నికల్లో గెలుపు మనదే

### ఎమ్మెల్సీ పర్చూరు అశోక్ బాబు



అమరావతి, నవంబరు 19(చైతన్యరథం): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఎన్నికల్లో గెలుపు మనదే అని ఎమ్మెల్సీ పర్చూరు అశోక్ బాబు చెప్పారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం లో పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అధ్యక్ష తన శనివారం జరిగిన పార్టీ రాష్ట్రస్థాయి విస్తృత సమా వేశంలో ఆయన మాట్లాడారు.ఆయన మాటలు యథా తథంగా... గతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలం టే ఏపార్టీ కూడా పెద్దగా పట్టించుకునేవి కాదు. కానీ, ప్రస్తుతం ప్రభుత్వమే ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. పాత జిల్లాల ప్రకారం చూసుకుంటే రాష్ట్రంలోని 9 జిల్లాల్లో ఈఎన్నికలు జరుగుతున్నాయి.రాయలసీమలో గ్రాడ్యు యేట్, టీచర్, ఉత్తరాంధ్రలో గ్రాడ్యుయేట్ ఎన్నికలు జరుగుతున్నాయి. రాయలసీమ నుంచి కంచర్ల శ్రీకాం త్, బి.రాంగోపాల్‌రెడ్డి, ఉత్తరాంధ్ర నుంచి చిన్ని లక్ష్మీ కుమారి టీడీపీ తరఫున పోటీపడుతున్నారు. నియోజ కవర్గానికి సగటున 9వేల మంది వరకు రిజిస్టర్ అయ్యారు. క్రికెట్ మ్యాచ్‌లో సెమీఫైనల్స్ గెలిచిన టీం ఫైనల్స్ గెలుచుకోవడం చూస్తుంటాం. అదే విధంగా, ప్రస్తుతం జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో గెలిస్తే వచ్చే ఎన్నికల్లో గెలుపు మనదే. జగన్ రెడ్డి వై నాట్ 175 అంటున్నారు. ఈ మూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీట్లు గెలిస్తే సాధారణ ఎన్నికల్లో గెలుపు మనదే. గ్రాడ్యుయేట్లలో తీవ్రమైన వ్యతిరేకత ఉంది. ఉద్యోగులు తిరుగుబాటు చేస్తున్నారు. ఉద్యోగాల్లేవు. నిరుద్యోగ భృతి లాంటి పథకాలు లేవు. ఇలాంటి పరి స్థితుల్లో ఈ మూడు సీట్లు గెలవడం అంత కష్టమేమీ కాదు. ప్రజల్లో జగన్ రెడ్డిపై ఉన్న వ్యతిరేకతను, ప్రజా సమస్యలను సీరియస్‌గా తీసుకుంటే గెలుపు ఏమా త్రం కష్టం కాదనే విషయాన్ని అందరూ గుర్తించాలని పర్చూరు అశోక్ బాబు అన్నారు.

# సమస్యలను పక్కదారి పట్టించడానికే మూడు ముక్కలాట

## ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు



అమరావతి, నవంబరు 19(చైతన్యరథం): జగన్ రెడ్డి పరిపాలనలో రోజూ ఏదోఒక కొత్త సమస్య పుట్టు కొస్తుందని, వీటి నుంచి ప్రజలను పక్కదారి పట్టించ డానికే మూడుముక్కలాట ఆడుతున్నారని ఎంపీ కింజ రాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన శనివారం జరిగిన పార్టీ రాష్ట్రస్థాయి విస్తృతసమావేశంలో ఆయన మాట్లా డారు. రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్నారని మండి పడ్డారు. జగన్‌రెడ్డిని ప్రజలు విశ్వసించడం లేదన్నా రు. చంద్రబాబు ఎక్కడ అడుగుపెడితే అక్కడ విశేష ప్రజాదరణ లభిస్తోందని చెప్పారు. మూడు ముక్కలా టను ఎవరూ నమ్మడం లేదన్నారు. విశాఖలో రాజధా నికి వ్యతిరేకంగా అక్కడి ప్రజలు ఉన్నట్లు తెలిపారు. ఉత్తరాంధ్రకు ఒక్క పైసా ఇవ్వకుండా రాజధాని తెస్తా మంటే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు. మరోవైపు రాజధానిపై విజయసాయిరెడ్డి ప్రైవేటు బిల్లు పెడితే ఎవరు వాళ్లను నమ్ముతారు అని అడిగారు. విశాఖలో మూడేళ్లలో 72వేల రిజిస్ట్రేషన్లు జరిగాయని, భూము లు ఇష్టానుసారంగా కొట్టేస్తున్నారని చెప్పారు. బ్రిటీష్ వాళ్లకు వారసుడిలా జగన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కులాలు, మతాలు, ప్రాంతా ల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ద్రోహులు వైసీపీ నేతలేనన్నారు. రుషికొండను కూడా ఈ తిమింగలాలు మింగేశాయని కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పారు.

### తండ్రి పాలనలో రూ.లక్ష

# తన హయాంలో రూ.2 లక్షల కోట్లు అవినీతి

- క్విడ్ ప్రో కో ను కనిపెట్టిన జగన్ రెడ్డి
- సీబీఐ 11ఛార్జిషీట్లలో ఏ1గా పేర్కొన్న సీబీఐ
- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



అమరావతి, నవంబరు 19(చైతన్యరథం): తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రూ.లక్ష కోట్ల అవినీతికి పాల్పడిన జగన్ రెడ్డి, ఇప్పుడు తానే సీఎంగా ఉండి రూ.2 లక్షల కోట్ల అవినీతికి పాల్పడటానికి టార్గెట్‌గా పెట్టుకున్నారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శనివారం జరిగిన పార్టీ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ రెడ్డి రూ.43 వేల కోట్ల అవినీతికి పాల్పడినట్లు సీబీఐ అభియోగాలు మోపిందన్నారు. సీబీఐ 11 ఛార్జిషీట్లలో జగన్ రెడ్డిని ఏ-1గా పేర్కొన్నట్లు తెలిపారు. క్విడ్ ప్రో కో ను కనిపెట్టిన ఘనుడు జగన్ రెడ్డి. కోర్టులు ఎన్ని చివాట్లు పెట్టినా సిగ్గురావడం లేదు. హెటిరో, అరవిందోకు సంబంధించి ఇవాళ పత్రికల్లో ఏం వచ్చిందో చూశాం. ప్రారంభంకాని జగన్ రెడ్డి కంపెనీల్లో వందల కోట్లు పెట్టుబడులు పెట్టారు. దీనిని ఎలా డిస్మిస్ చేస్తారని సుప్రీంకోర్టు కూడా తప్పుబట్టింది. మద్యం పేరుతో పెద్దఎత్తున దోపిడీకి పాల్పడుతున్నారు. జగన్ రెడ్డి బ్రాండ్లే తాగాలి. టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. వ్యాపారం కోసం రెడ్డి లేదు, మరే కులం లేదు. దేశంలో 3.50 లక్షల చదరపు అడుగుల్లో 6,7 భవనాల్లో జగన్ రెడ్డి కుటుంబం నివాసం ఉంటోంది. రాజులు కూడా ఈ విధంగా చేయలేదు. మన ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే జగన్ రెడ్డి బొమ్మ వేస్తున్నారు. ఏపీని జగన్ రెడ్డి లిమిటెడ్ కంపెనీగా మార్చారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపడ్డారు.



# వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయకేతనం ఖాయం

## ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

అమరావతి, నవంబరు 19(చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయకేతనం ఖాయం అని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ధీమా వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శనివారం జరిగిన పార్టీ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... టీడీపీ 40వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను ఈ ఏడాది ఘనంగా నిర్వహించుకుంటున్నాం. జగన్‌రెడ్డి రాక్షస పాలనపై ఎన్టీఆర్ స్ఫూర్తి- చంద్రన్న భరో సా కార్యక్రమం నిర్వహించాం. టీడీపీ హయాం లో అనేక సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున ప్రవేశపెట్టాం.

రైతు రుణమాఫీ, రూ.2 వేల పెన్షన్, డ్వాక్రా మహిళలకు రూ.20వేల కోట్లతో పసుపు-కుంకు మ, చంద్రన్న బీమా, అన్నా క్యాంటీన్, పోలవ రం, అమరావతి వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాం. 2024లో టీడీపీ ఇంతకంటే ఎక్కువ సంక్షేమం, అభివృద్ధి కార్య క్రమాలు చేపడుతుంది. చంద్రబాబు ఎక్కడికి వెళ్తే అక్కడ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. టీడీపీ విజయకేతనం ఖాయం. కౌరవ సభను గౌరవసభ చేయడం ఖాయం అని నిమ్మల రామా నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

# గడప గడపకు అంటూ అభాసుపాలైన వైసీపీ

## టీడీపీ మహిళా నాయకురాలు కోట్ల సుజాతమ్మ



అమరావతి, నవంబరు 19(చైతన్యరథం): గడప గడపకు అంటూ వైసీపీ ప్రజల్లో అభాసుపాలైందని టీడీపీ మహిళా నాయకురాలు కోట్ల సుజాతమ్మ ఎద్దే వా చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాల యంలో పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన శనివారం జరిగిన పార్టీ రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో ఆమె మాట్లాడారు. కర్నూలు జిల్లాలో చంద్రబాబు పర్యటనకు ప్రజలనుంచి విశేషస్పందన వచ్చినట్లు తెలిపారు. వైసీపీ సంక్షేమం ఎవరికి ఇచ్చా రో తెలియదని, నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం విపరీతంగా పెరిగాయని చెప్పారు. ప్రజలను దోచు కోవడానికే జగన్‌రెడ్డి వచ్చారు తప్పితే, ప్రజలకు మేలు చేయడానికి కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభు త్వానికి బుద్ధి చెప్పడం ఖాయం అని కోట్ల సుజాతమ్మ హెచ్చరించారు.

# జాతీయం
NATIONAL NEWS

## గంగా-యమునలా
# కాశీ-తమిళ సంగమం పవిత్రం



ప్రధాని నరేంద్ర మోదీ

వారణాసి, నవంబరు 19: కాశీ-తమిళ సంగమం గంగా-యమునా సం గమం అంత పవిత్రమైనదని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. వారణాసిలో నెలరోజుల పాటు జరిగే కాశీ తమిళ సంగమాన్ని మోదీ శనివారం ప్రారంభించారు. తమిళ సంప్రదాయమైన పంచెకట్టులో వచ్చిన ప్రధాని మోదీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

కాశీ-తమిళనాడు సంస్కృతి, నాగరికతలకు అనాదిగా నిలిచిన కేంద్రాలు అనికొనియాడారు. ఈ రెండు ప్రాంతాలు ప్రపంచంలోని పురాతన భాషలైన సంస్కృతం, తమిళం కేంద్రాలు కూడా అని మోదీ అన్నారు. తమిళనాడులో జన్మించిన డాక్టర్ సర్వపల్లి రాధాకృష్ణన్ బెనారస్ హిందూ యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ అని గుర్తు చేసుకున్నారు. ఈ సంగమంలో తమిళ విద్యార్థులు, రచయితలు, పండితులు, పారిశ్రామిక వేత్తలు, ఇతర పార్టీల నేతలు కూడా పాల్గొన్నారు. తమిళ సంగమం సందర్భంగా కాశీ నగరం సంబరాలతో నిండిపోయింది. తమిళనాడు నుంచి కాశీ వచ్చిన వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 'ఏక్ భారత్ శ్రేష్ట భారత్' స్ఫూర్తిని నిలబెట్టేందుకు భారత ప్రభుత్వం ఈ సంగమం నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ తిరుక్కురల్, కాశీ-తమిళ సంస్కృతికి సంబంధించిన పుస్తకాలను విడుదల చేశారు. తమిళ విద్యార్థులతో మాట్లాడారు. సంగమం ప్రారంభోత్సవంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ప్రముఖ సంగీత దర్శకులు, రాజ్యసభ సభ్యులు ఇళయరాజా తదితరులు పాల్గొన్నారు.

ఈ సంగమం జరిగిన నెల రోజులూ ఇక్కడ తమిళ వంటకాలు గుమగుమలాడనున్నాయి. తమిళ సంగీతం కూడా కాశీలో మారుమోగనుంది. కాశీ తమిళ సంగమం కోసం రామేశ్వరం నుంచి ప్రత్యేక రైలులో 216 మంది వారణాసి చేరుకున్నారు. ఆ బృందానికి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్వాగతం పలికారు. కాశీలో 30రోజుల పాటు ద్రవిడ సంస్కృతి, సంప్రదాయాల గురించి వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. కాశీ తమిళ సంగమంలో పాల్గొనేందుకు దాదాపు మూడు వేల మంది తమిళనాడు నుంచి 12 బృందాలుగా కాశీ చేరుకోనున్నారు.



## దలైలామాకు గాంధీ-మండేలా అవార్డు ప్రదానం

ధర్మశాల(హిమాచల్ ప్రదేశ్), నవంబరు 19 : హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో మెక్లీడ్‌గంజ్‌లోని టెక్సెన్‌లో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆ రాష్ట్ర గవర్నర్ రాజేంద్రవిశ్వనాథ్ ఆర్లేకర్ టిబెట్‌కు చెందిన ఆధ్యాత్మిక గురువు దలైలామాకు గాంధీ-మండేలా అవార్డును అందజేశారు. శాంతి, ఐక్యత, స్వేచ్ఛ కోసం దలైలామా చేస్తున్న కృషికి గుర్తింపుగా ధర్మశాలలో గాంధీ-మండేలా ఫౌండేషన్ 2019 సంవత్సరానికి ఈ అవార్డును అందజేసింది. ఈ సందర్భంగా దలై లామా మాట్లాడుతూ ప్రపంచ శాంతికి అహింస, కరుణ చాలా అవసరమన్నారు. ఏ సమస్య అయినా యుద్ధంతో పరిష్కరం కాదని, చర్చలు, శాంతి ద్వారా పరిష్కారం అవుతుందని దలైలామా చెప్పారు.

## హెస్‌హెచ్‌వో సజీవ దహనం కేసులో 30 మందికి జీవిత ఖైదు

జైపూర్, నవంబరు 19: రాజస్థాన్‌లోని సవాయ్ మధోపూర్‌లో 2011లో జరిగిన మతపరమైన అల్లర్ల కేసులో అడిషనల్ సెషన్స్ కోర్టు శనివారం అప్పటి డీఎస్పీ మహేందర్ సింగ్ తన్వర్‌తోపాటు 30 మందికి జీవిత ఖైదు విధించింది. ఫూల్ మొహమ్మద్ ఖాన్ అనే స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో)ను సజీవంగా దహనంచేసిన కేసులో కోర్టువీరికి ఈశిక్ష విధించింది.

మొహమ్మద్‌ఖాన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వోగా పనిచేసేవాడు. 2011 జూన్‌లో మతపరమైన అల్లర్లు చెలరేగినప్పుడు అతను తీవ్రంగా గాయపడ్డాడు. అల్లరిమూకల నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు తన వాహనంలో దాక్కున్నాడు. కానీ, కొందరు ఆ వాహనాన్ని చుట్టుముట్టి నిప్పు పెట్టారు. దాంతో, అతను సజీవంగా అగ్నికి ఆహుతి అయ్యాడు. మొదట్లో ఈ కేసుని సీఐడీ చేపట్టింది. రాజస్థాన్ ప్రభుత్వం కోరిక మేరకు సీబీఐ దర్యాప్తు చేసింది. ఈ కేసులో 79మందిని విచారించిన అడిషనల్ సెషన్స్ కోర్టు 30 మందిని దోషులుగా తేల్చింది. 49 మందిని నిర్దోషులుగా ప్రకటించింది. విచారణలో ఐదుగురు నిందితులు మృతి చెందగా, ముగ్గురు పరారీలో ఉన్నారు.

మొహమ్మద్ ఖాన్ మీద వ్యక్తిగత కక్షతోనే డీఎస్పీ మహేందర్ సింగ్ అతడిని చంపాలనుకున్నాడు. అందుకోసం అల్లర్ల సమయంలో మరో నిందితుడితో కలిసి కుట్ర పన్నాడు. కొంతమందిని రెచ్చగొట్టి, మొహమ్మద్ ఖాన్‌ని వెంబడించేలా చేశాడు. అతను కారులో తలదాచుకున్న విషయం తెలిసి, ఆ కారుకు నిప్పు పెట్టించాడని సీబీఐ అన అభియోగ పత్రంలో తెలిపింది.

# బద్రీనాథ్ ఆలయం మూసివేత

దెహ్రాడూన్, నవంబరు 19: హిందువుల పవిత్ర పుణ్యక్షేత్రమైన ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్ ఆలయాన్ని శనివారం మధ్యాహ్నం 3:35 గంటలకు అధికారులు మూసివేశారు. తర్వాత దర్శనానికి భక్తులు ఎవరినీ అనుమతించలేదు.

చార్‌ధామ్ యాత్ర ముగిసింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సహ 1.75 లక్షల మంది స్వామి వారిని దర్శించుకున్నారు. శీతాకాలం దృష్ట్యా తాత్కాలికంగా ఆలయాన్ని మూసివేస్తున్నట్లుగా దేవస్థానం మేనేజ్‌మెంట్ బోర్డు తెలిపింది. శీతాకాలంలో దాదాపు నాలుగునెలలకు పైగా బద్రీనాథ్ ఆలయంపై మంచు కురిసి పేరుకుపోతుంది. అందువల్ల భక్తులను అనుమతించరు. మళ్లీ మే నెలలో ఆలయాన్ని తిరిగి తెరుస్తారు.






## రష్యా మాదిరిగానే

# బలప్రయోగాన్ని నమ్ముకుంటున్నచైనా

### అమెరికా రక్షణ కార్యదర్శి లాయిడ్ ఆస్టిన్ సంచలన ప్రకటన



హాలిఫాక్స్ (కెనడా): చైనా, రష్యా వివాదాలను పరిష్కరించడానికి బలప్రయోగాన్ని కోరుకుంటాయని యుఎస్ రక్షణ కార్యదర్శి లాయిడ్ ఆస్టిన్ సంచలనాత్మక ప్రకటన చేశారు. అయితే మానవతా సూత్రాలు, అంతర్జాతీయ చట్టాలను యునైటెడ్ స్టేట్స్ కాపాడుతూనే ఉంటుందని ఆయన స్పష్టంచేశారు. మాస్కో మాదిరిగానే బీజింగ్ కూడా బలప్రయోగాన్నే నమ్ముకుంటోంది. నిరంకుశవాదుల విశృంఖలత్వం బలహీనుల స్వేచ్ఛను హరించే ప్రమాదముందని కెనడాలోని హాలిఫాక్స్ ఇంటర్నేషనల్ సెక్యూరిటీ ఫోరమ్‌లో ఆస్టిన్ అన్నారు. కైవ్‌పై మాస్కో యుద్ధం ఇండో-పసిఫిక్‌లో మేం ఎదుర్కొంటున్న సవాలును నొక్కిచెప్పింది. ఇక్కడ చైనా కూడా స్వేచ్ఛ, స్థిరమైన అంతర్జాతీయ వ్యవస్థ గురించి మా దృష్టికి చాలా దూరంగా ఉందని ఆస్టిన్ చెప్పారు. తైవాన్ చుట్టూ చైనీస్ కార్యకలాపాలు రెచ్చగొట్టేవిగా ఆయన అభివర్ణించారు. బీజింగ్ విమానం దాదాపు రోజువారీ ప్రాతిపదికన ద్వీపానికి దగ్గరగా ఎగురుతోంది. అంతేగాక యుఎస్, మిత్రదేశాల విమానాలకు అనేక ప్రమాదకరమైన అడ్డంకులను సృష్టిస్తోందని తెలిపారు. ఇండో-పసిఫిక్ ప్రాంతాన్ని పునర్నిర్మించే దాని ప్రయత్నాలను యునైటెడ్ స్టేట్స్ ఎదుర్కొంటున్న పెను సవాలుగా యుఎస్ గుర్తించింది. గత నెలలో విడుదలైన యుఎస్ నేషనల్ డిఫెన్స్ స్ట్రాటజీలో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి మాస్కో విసిరిన తీవ్రమైన బెదిరింపులను కళ్లకు కట్టింది. దీనిని అరికట్టడానికి వాషింగ్టన్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఆస్టిన్ శనివారం తన ప్రసంగంలో రెండు సవాళ్లను ప్రస్తావించారు. ఒక దేశం ఉల్లంఘనల నుండి బయటపడగలిగితే ఇతరులు దానిని అనుసరిస్తారని అన్నారు. యుద్ధంలో నియమాలు ఉన్నాయి. ఒక పెద్ద శక్తి ఆ నిబంధనలను ఉల్లంఘిస్తే అది అంతర్జాతీయ చట్టం, అంతర్జాతీయ నిబంధనలను ధిక్కరించేలా ఇతరులను ప్రోత్సహిస్తుందని చెప్పారు. మేము ఆ నియమాలను రక్షించడానికి నిశ్చయించుకున్నాము, ముఖ్యంగా మాది పోరాట రహిత, రోగనిరోధక శక్తి యొక్క పునాది సూత్రమని అన్నారు.

### మాస్కో చర్యలతో కొత్త సవాళ్లు

ఇరాన్, ఉత్తర కొరియా వంటి దేశాల నుండి మద్దతు పొందేందుకు మాస్కో చేస్తున్న ప్రయత్నాలు యునైటెడ్ స్టేట్స్, దాని మిత్రదేశాలకు కొత్త భద్రతా సవాళ్లను సృష్టిస్తాయని ఆస్టిన్ అన్నారు. రష్యా తాను చేస్తున్న యుద్ధంలో ఉక్రెయిన్ పౌరులను చంపడానికి ఇరాన్ డ్రోన్‌లను ఉపయోగించడంతో సహా, ఉక్రెయిన్‌పై దాడికి సహాయం కోసం ఇరాన్, ఉత్తర కొరియా వైపు మొగ్గు చూపుతోందని చెప్పారు. ఉక్రెయిన్‌పై డ్రోన్ దాడులకు రష్యాకు సహాయం చేయడంలో ఇరాన్ సిబ్బంది క్రిమియాలో ఉన్నారని వాషింగ్టన్ పేర్కొంది. అయితే దీనిని టెహ్రాన్ ఖండించింది. ఉక్రెయిన్ కఠినమైన శీతాకాలాన్ని ఎదుర్కొంటుందని, యుఎస్, దాని మిత్రదేశాలు ఆ సవాళ్లను ఎదుర్కొంటాయని చెబుతూ యుద్ధభూమిలో నష్టాలను చవిచూస్తున్నందున మాస్కో మళ్లీ న్యూక్లియర్ సాబర్-రాట్లింగ్ వైపు మొగ్గు చూపుతోందని ఆస్టిన్ ఆరోపించారు. రష్యా దండయాత్ర, దౌర్జన్యం అంతర్జాతీయంగా కల్లోలం సృష్టించడానికి కారణభూతమవుతోంది. ఇటువంటి వాతావరణాన్ని ఎవరూ ఇష్టపడరని ఆస్టిన్ పేర్కొన్నారు.

# వైట్ హౌస్‌లో జోబిడెన్ మనవరాలి వివాహం

వాషింగ్టన్ డిసి: అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ తన మనవరాలు నవోమి వివాహం వైట్‌హౌస్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జోబిడెన్ అతిథులను స్వయంగా ఆహ్వానించారు. అరుదైన ఈ ఘట్టాన్ని కవర్ చేసేందుకు ప్రెస్‌ను మాత్రం అనుమతించలేదు. వాషింగ్టన్‌లోని అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్‌లో బిడెన్ మనవరాలు 28ఏళ్ల నవోమి బిడెన్, న్యాయవాది అయిన 25 ఏళ్ల పీటర్ నీల్‌ను వివాహం చేసుకున్నారు. నవోమి బిడెన్ కొడుకు హంటర్ కూతురు.

అమెరికా యొక్క అత్యంత గంభీరమైన చిరునామా అయిన అధ్యక్ష భవనం బిడెన్ మనవరాలి పెళ్లి కోసం తెల్లటి పూలతో అలంకరించారు. 1971లో రిచర్డ్ నిక్సన్ కుమార్తె ట్రిసియా, 2013లో బరాక్ ఒబామా అధికారిక ఫోటోగ్రాఫర్ పీట్ సౌజాతో సహా ఈ భవనంలో 18 వివాహాలు జరిగాయని వైట్ హౌస్ హిస్టారికల్ అసోసియేషన్ తెలిపింది. 2008లో జార్జ్ డబ్ల్యూ బుష్ కుమార్తె జెన్నా వివాహ వేడుకలకు వైట్ హౌస్ నాలుగు సార్లు రిసెప్షన్‌లను నిర్వహిం చినట్లు అసోసియేషన్ పేర్కొంది. అయితే అధ్యక్షురాలి మనవరాలు వివాహం వైట్ హౌస్‌లో జరగడం ఇదే తొలిసారి.



# మండపేటలో ఆర్‌టీఎస్ - ట్రైనింగ్ ప్రోగ్రామ్

● పాల్గొన్న టీడీపీ ముఖ్య నేతలు



**మండపేట (చైతన్యరథం) నవంబరు 19:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశముల మేరకు మండపేట బాబు అండ్ బాబు కన్వేషన్ హాల్ నందు మండపేట శాసన సభ్యులువేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మండపేట నియోజకవర్గ ఆర్‌టీఎస్ - ట్రైనింగ్ ప్రోగ్రామ్ సందర్భంగా మండపేట నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లు మరియు ముఖ్య నాయకులతో స్టేట్ పార్టీ ఆర్‌టీఎస్ కో - ఆర్డినేటర్స్ సమావేశమవడం జరిగింది. ఐటీడీపీ అమలాపురం పార్లమెంట్ ప్రెసిడెంట్ బాలాజీ వేమా, ఆర్‌టీఎస్ ట్రైనర్ ప్రబాత్ కుమార్, ఐటీడీపీ ట్రైనర్ దూలిపూడి బాబి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దేవినేని ఉ మామహేశ్వరరావు మాట్లాడుతూ... తప్పుడు ప్రచారాలు తిప్పి కొట్టి క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ ఆదేశించిన కార్యక్రమాలలో, సోషల్ మీడియాలో క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. పార్టీ ఏర్పాటు చేసిన ఆర్‌టీఎస్ గ్రూప్‌లో ఉన్న వారు కేంద్ర పార్టీ కార్యాలయం ఇచ్చి ఆదేశముల మేరకు కార్యక్రమాలలో చురుకుగా పాల్గోనాలని, ఎప్పటికప్పుడు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు, అవినీతి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్ళి చైతన్యవంతులను చేయాలన్నారు. ఎలెక్షన్ ముందు పరిశీలించే వారమని కానీ ఇప్పుడు ఉన్న దౌర్భాగ్య పరిస్తితిలో మనమందరం ముందుగానే మేల్కొని ప్రతి బూత్ కన్వీనర్స్ ఓటర్ల లిస్టు క్షుణ్ణంగా పరిశీలించాలని అలాగే కొత్త ఓటర్ లిస్ట్ విడుదలైన నేపథ్యంలో బూత్‌లలోని ఓటర్ల వెరిఫికేషన్ చేసి కొత్త ఓటర్ల చేర్పు, తొలగింపులను పరిశీలించాలన్నారు. వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి ఈ రియల్ టైం స్ట్రాటజీ చాలా ఉపయోగపడుతుందన్నారు. కార్యకర్తలు ఆర్‌టీఎస్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా సోషల్ మీడియాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి. దానిలోని ప్రతి విషయాన్ని క్షుణంగా పరిశీలించి, తెలియని విషయాలను ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా తెలుసువాలని కోరారు. ఈ సమావేశంలో మండపేట నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌సలు మరియు మండల గ్రామ ముఖ్య నాయకులు పాల్గోన్నారు.

# అర్థాకలితో అలమటిస్తున్న హాస్టల్ విద్యార్థులను ఆదుకోండి

● టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి



**నెల్లూరు (చైతన్యరథం) నవంబరు 19:** జగన్మోహన్‌రెడ్డి గారు.... చలితో, అర్థాకలితో అలమటిస్తున్న హాస్టల్ విద్యార్థులను ముందు ఆదుకోండి, మీరు కల కంటున్న అందమైన హాస్టల్ భవనాలను తీరిగ్గా నిర్మించుకోండి అని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి వ్యాఖ్యానించారు. తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్ అమ్రుల్లా ఆధ్వర్యంలో టీడీపీ జిల్లా కార్యాలయం వద్ద సంక్షేమ హాస్టల్ పోరు బాట పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ పాలనలో సంక్షేమ హాస్టల్ విద్యార్థులు పౌష్టిక, నాణ్యమైన ఆహారానికి దూరమయ్యారని, చాలీచాలని మెస్ ఛార్జీలతో కడుపు మాడ్చుకుంటున్నారని అన్నారు. దుప్పట్లు లేక చలికి వణుకుతూ విద్యార్థులు ఆర్తనాదాలు పెడుతున్నా వైసీపీ ప్రభుత్వంలో కనీస చలనం లేదన్నారు. అందమైన భవనాల మాటేమో గానీ ముందు ఆకలితో నకనకలాడుతున్న విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టండి, వేసుకునేందుకు బట్టలు, కప్పుకోవడానికి దుప్పట్లు ఇవ్వాలని వెంకటేశ్వర్లురెడ్డి డిమాండ్ చేశారు. వారానికి 3 రోజులు చికెన్‌తో కూడిన భోజనంను సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు అందించిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిదే. పెరిగే నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను ప్రతి ఏడాది పెంచాలని గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఇచ్చిన జీవో 82ను వైసిపి ప్రభుత్వం గాలికి వదిలేసింది. మూడేళ్లుగా మెస్ కాస్మోటిక్ చార్జీలను వైసీపీ ప్రభుత్వం పెంచింది లేదు. నాడు - నేడు కింద అందమైన భవనాలు కట్టిస్తామని బూటకపు వాగ్దానాలు చేయడం కాదు, టిడిపి ప్రభుత్వ హయాంలో హాస్టల్స్ సంక్షేమం ను వైసీపీ హయాంలో హాస్టల్స్ దుస్థితితో పోల్చుతూ నాడు - నేడు నిర్వహించండి. హాస్టళ్లు ప్రారంభించి ఐదు నెలలు గడిచినా విద్యార్థులకు ఇంత వరకూ యూనిఫారం లు,దుప్పట్లు,కార్పెట్లు ఇవ్వలేదు. దుప్పట్లు లేక గత పది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా విద్యార్థులు చలికి వణికి పోతున్నారు. ఈ సమావేశంలో నేతలు షేక్ వసీం, రమేష్ రెడ్డి, వెంకయ్య, నవీన్ కుమార్, నౌషాద్, రవీంద్ర, సురేష్, మాచర్ల.తేజ, సుధీర్, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల హక్కులు కాలరాస్తున్న వాలంటీర్లు

● వై.వీ.బీ రాజేంద్రప్రసాద్



**విజయవాడ (చైతన్యరథం) నవంబరు 19:** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కమిటీ సమావేశాలు గత రెండు రోజులుగా విజయవాడలోని బాలోత్సవ్ భవన్లో రాష్ట్ర అధ్యక్షులు వై.వీ.బీ. రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగాయి. ఈ రాష్ట్ర కమిటీ సమావేశాలకు 26 జిల్లాలకు చెందిన జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీల నాయకులు హజరైయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల, పంచాయతీరాజ్ ప్రభుత్వాల, సర్పంచుల సమస్యలపై విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలు చేశారు. గ్రామ సచివాలయాలు, గ్రామ వాలంటీర్లను గ్రామ పంచాయితీలలో విలీనం చేసి సర్పంచల ఆధ్వర్యంలోకి తీసుకురావాలి. గతంలో వలె ఉపాధిహామీ పథకం పనులను, నిధులను గ్రామపంచాయతీ ఆధీనంలోకి తీసుకురావాలి. 1984 నుంచి మైనర్ గ్రామపంచాయతీలకు ఇస్తున్న ఉచిత విద్యుత్ విధానాన్ని కొనసాగించాలని తీర్మానం చేశారు. 73,74వ రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆర్టికల్ 243 జీ,11వ షెడ్యూల్లో గ్రామపంచాయతీలకు ఇచ్చిన 29 అంశాలు - శాఖలు ప్రకారం గ్రామ సచివాలయాలు, సచివాలయ సెక్రటరీలు, గ్రామ వాలంటీర్లను సర్పంచుల ఆధ్వర్యంలోనే పని చేయించాలి. ఆ 29 శాఖలకు చెందిన సిబ్బందిని, నిధులను మరియు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే పర్యవేక్షణ అధికారాలను మా గ్రామ ప్రభుత్వాలకు, సర్పంచులకు ఇస్తూ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది గానే వారిని మార్పుచేసి వారికి జీతాలు, సెలవులు ఇచ్చే అధికారం కూడా సర్పంచులకు ఇస్తూ, ఈ సమాంతర వ్యవస్థన, శాఖను రద్దు చేస్తూ తగిన స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలన్నారు.

## రూ.6000 కోట్ల విద్యుత్ బిల్లుల్ని రద్దు చేయాలి

జాతీయ ఉపాధి హామీ పథకం కింద వచ్చే కేంద్ర నిధులను ఉపాధి హామీ చట్టం 2006 ప్రకారం, కేంద్ర ప్రభుత్వ గైడ్లైన్స్ ప్రకారం గతంలో మాదిరే గ్రామ పంచాయతీలకు,సర్పంచులకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానించడం అయినది. సుమారు 12,000 మైనర్ గ్రామ పంచాయతీలకు 1984 నుంచి గత ప్రభుత్వాలు ఇచ్చిన మాదిరే వీధి దీపాలకు, తాగునీటి పథకాలకు, గ్రామ పంచాయతీ ఆఫీసులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వాలి. బిల్లులు కట్ చేసుకోకూడదని, పాత బకాయిలుగా చూపిస్తున్న సుమారు రూ.6౦,000 కోట్ల విద్యుత్ బిల్లుల్ని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానించారు.

# కెమికల్ ఫ్యాక్టరీ వల్ల మత్స్య సంపద దెబ్బతింటోంది

● మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాలి : వర్మ



పిఠాపురం (చైతన్యరథం) నవంబరు 19: మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర అధికార ప్రతినిధి వర్మ కొత్తపల్లి మండలం కోనపాపపేట గ్రామంలో పర్యటించి, స్థానిక మత్స్యకారులతో మాట్లాడారు. అరబిందో కంపెనీకి చెందిన కెమికల్ ఫ్యాక్టరీ కలుషిత నీరు సముద్రంతో కలవడం ద్వారా సముద్రంలోని మత్స్యసంపద దెబ్బతింటుందని పలువురు వర్మ దృష్టికి తీసుకొచ్చారు. ఘటనపై స్పందించిన వర్మ మాట్లాడుతూ.... కెమికల్ ఫ్యాక్టరీ ద్వారా వస్తున్న కలుషిత నీరు వలన భూములు, సముద్ర గర్భం పూర్తిగా దెబ్బతింటుందని, గతంలో కాలుష్యరహిత కంపెనీలు స్థాపిస్తామని ప్రభుత్వం వద్ద భూములు తీసుకున్న యాజమానులు అందుకు విరుద్ధంగా కులుషిత నీటిని విచ్చలవిడిగా సముద్రం పాలు చేస్తున్నారని అన్నారు. కెమికల్‌కు సంభందించిన పైప్ లైన్ తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఫ్యాక్టరీ వల్ల దెబ్బతిన్న కుటుంబాలను యాజమాన్యం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి సత్యానంద రెడ్డి, కొర్ని రమణ, కొర్ని శ్రీనువాస్, సురాడా శ్రీను, శీలం రాజామణి, మారయ్య, పల్లేటి శ్రీను, బెనుగు శివాజీ, మేరుగు తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# రద్దుల ముఖ్యమంత్రిని ప్రజలంతా రద్దు చేయాలి

● గోకవరం మండల పాదయాత్రలో జ్యోతుల నవీన్



గోకవరం నవంబర్ 19: కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ పాదయాత్ర రెండో రోజు గోకవరం మండలంలో జననీ రాజనాల మధ్య మహిళల మంగళ హారతులతో పెంటపల్లి, వీర లంకపల్లి, వెదురుపాక, బావుజీపేట, గుమ్మలదొడ్డి గ్రామాల్లో సాగింది. గుమ్మల దొడ్డి గ్రామంలో రాత్రి బస చేసిన జ్యోతుల నవీన్, అన్నా క్యాంటీన్ రద్దుచేసి, చంద్రన్న బీమా రద్దుచేసి, రైతులకు డ్రిప్ సబ్సిడీ రద్దుచేసి, బీసీలకు ఆదరణ పథకం రద్దుచేసి, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రద్దుచేసి ఎస్సీ ఎస్టీలకు 27 పథకాలను రద్దు చేసి నిరుద్యోగ భృతి రద్దుచేసి, అమరావతి రాజధాని రద్దుచేసి ఇలా అనేక పథకాలు రద్దు చేసిన రద్దుల ముఖ్యమంత్రిని ప్రజలందరూ రద్దు చేయాలంటూ పాదయాత్ర ముందుకు సాగిస్తున్నానని జ్యోతులను నవీన్ తెలియజేశారు. ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వెంటనే ప్రజలకు ఉపయోగపడే ప్రజా వేదికను కూల్చేసి పైశాచిక ఆనందం పొందాడని విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి గ్యాస్ ధరలు పెంచి పేద ప్రజలను కష్టాల పాలు చేశాడని ఆయన ఎద్దేవా చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తన తండ్రి జ్యోతుల నెహ్రూని గెలిపించి నియోజవర్గ అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ, కన్నబాబు, ఉంగరాల రాము, ఈది అశోక్, గునిపే భరత్, అడబాల వెంకటేశ్వరరావు, నీలం శ్రీను, ఉంగరాల గణేష్, ఎస్ బాబు, పోసిన ప్రసాద్, గుండా శివప్రసాద్, చదరం చంటిబాబు, మారిశెట్టి భద్రం, అచ్చన్న దొర, కోట సూరిబాబుసత్యవతి, పిల్ల అర్జునసారథి, సత్యం పెద్దబ్బులు, నారా ప్రసాద్, సలాపు నలమహారాజు, బాదంపూడి ప్రకాష్, పురం శెట్టి శివాజీ, బదిరెడ్డి బాబి గారబోయిన శివకృష్ణ, గొల్లపల్లి శివరామకృష్ణ, నాగం వెంకటపతి, పల్లెబోయిన గంగ బాబు, మేడిది రవికిరణ్, సుంకర రాజు, పుప్పాల దేవి, లక్ష్మీ రామకృష్ణ, గొంతున రామకృష్ణ, గొంతున రాజు, బలిజ నరసింహారావు, గొర్రెల శ్రీనివాస్, కొత్రిపల్లి అప్పలస్వామి, బొట్టా రామకృష్ణ, బొట్టేటి శివాజీ, గోకవరం మండల టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న జగన్

● గద్దె రామమోహన్ మండిపాటు



విజయవాడ (చైతన్యరథం) నవంబరు 19: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందరికీ కనబడేటట్లు సంవత్సరానికి రూ.15 వేలు ఇస్తున్నారని, కాని వాస్తవానికి జగన్ తన దోపిడీ విధానాలతో ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్నారని శాసనసభ్యులు గద్దె రామమోహన్ విమర్శించారు. శనివారం మధ్యాహ్నం బెంజ్ సర్కిల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్ వద్ద కేశినేని శివనాథ్ మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమములో గద్దె రామమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గద్దె రామమోహన్ మాట్లాడుతూ పేద ప్రజలను తన పథకాలపైనే ఆధారపడేటట్లు జగన్ చేస్తున్నారని, ప్రజలంతా జగన్ విధానాన్ని గుర్తెరిగి మసలుకోని రానున్న ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించుకోవాలన్నారు. విజయవాడ తూర్పు నియోజికవర్గంలో అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు ఉచిత భోజనాన్ని అందజేయడం జరుగుతోందని, అందులో భాగంగా శనివారంనాడు ట్రాన్సుపోర్టు రంగంలో అందరికీ బాగా పరిచయమైన మౌళి పేరు మీద అన్నదానం చేయడం జరుగుతోందన్నారు. అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని, దాన్ని గుర్తించిన దివంగత ఎన్టీరామారావు తిరుపతిలో ఉచిత అన్నదానాన్ని ప్రారంభించారని తెలిపారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని చంద్రబాబునాయుడు పేదలకు, కార్మికులకు, ఉద్యోగస్తులకు అతి తక్కువ ధరలో భోజనాన్ని అందజేయాలన్న ఉద్దేశ్యంతో అన్న క్యాంటీన్ పథకాన్ని ప్రారంభించారన్నారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్ న్ను రద్దు చేసి పేదల కడుపుకొట్టి, ప్రజలంతా తనపైనే ఆధారపడాలనేటట్లు పాలన కొనసాగిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలు, ఆయన తీసుకుంటున్న పాలన విధానాలు అన్నీ కూడా ప్రజలకు ఎంతో నష్టాన్ని చేకూర్చి, వారికి ఉపాధి లేకుండా చేసి నిరాధారుణా చేసి ఆయన పబ్బం గడుపుకుంటున్నారన్నారు. జగన్ పరిపాలనతో ధనవంతులను మధ్యతరగతివారిగా, మధ్యతరగతి వారిని పేదవారిగా, పేదవారిని కడు పేదవారిగా మార్చేలా ఒకొక్క మెట్టు దిగజార్చారన్నారు. ప్రజలందరి వద్ద ధనాన్ని రకరకాల పన్నుల రూపేణా దండుకుంటున్న జగన్కు, ఇక పైపు వేసి ప్రజల రక్తాన్ని పీల్చడమే మిగిలిందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో డబ్బంతా ముఖ్యమంత్రి జగన్ ఆయన కుటుంబ సభ్యుల వద్దే ఉందనడానికి విమానాల్లో ఇతర ప్రాంతాలకు తరలిపోతున్న డబ్బే సాక్ష్యమని, ప్రజలంతా దీనిని గమనించాలని గద్దె రామమోహన్ కోరారు. చంద్రబాబు ప్రజలకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకొంటే జగన్ మాత్రం ఉపాధి అవకాశాలు లేకుండా చేసి ప్రజల జీవనవ్యవస్థను అస్తవ్యస్థం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు యలమంచిలి దేవేంద్ర, కార్పొరేటర్లు చెన్నుపాటి కాంతిశ్రీ గాంధీ, ముమ్మనేని ప్రసాద్, నూరుద్దీన్, ఉషారాణి, అన్నబత్తుల అరవింద్, చిలకలపూడి నరసింహారావు, ఈశ్వర్ పేరేపి, పఠాన్ హయాతా ఖాన్, మాదల చిన్నతల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21 నుంచి సంక్షేమ హాస్టల్ పోరుబాటు

● ఏలూరు జిల్లా టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మహేష్ యాదవ్



ఏలూరు (చైతన్యరథం) నవంబరు 19: ఏలూరు జిల్లాలోని టీడీపీ కార్యాలయం నందు ఏలూరు జిల్లా తెలుగు విద్యార్థి ఆధ్వర్యంలో నిర్వహించే తెలుగు విద్యార్థి సంక్షేమ హాస్టల్ పోరుబాటు కార్యక్రమంపై ఏలూరు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మహేష్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. ఈనెల నవంబర్ 21 తారీకు నుండి 30వ తారీకు వరకు ఏలూరు జిల్లా పరిధిలోని సంక్షేమ హాస్టల్‌లను పరిశీలించి విద్యార్థులతో మమేకమవడం జరుగుతుంది. సంక్షేమ మరియు గురుకుల హాస్టల్‌లో పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంపుదలతో పాటు, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు. విద్యార్థులకు సన్న బియ్యం సరఫరాతో పాటు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. శిథిలా వ్యవస్థలో ఉన్న హాస్టల్ భవనాలను పున:నిర్మించాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు అదనపు మరుగుదొడ్లు నిర్మించి రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. వసతి గృహాలలో రీడింగ్ రూమ్స్, లైబ్రరీలో స్టడీ టేబుల్స్, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. వసతి గృహాల్లో సిసి కెమెరాలతో పాటు సెక్యూరిటీని పెంచాలన్నారు.

# దోపిడే లక్ష్యంగా సాగుతున్న జగన్‌రెడ్డి పాలన

## ● మంగళగిరిలో టీడీపీ నేతల బాదుడే బాదుడు



**మంగళగిరి (చైతన్యరథం) నవంబరు 20:** నవంబరు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు దామర్ల రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కలసి ఇంటింటికి తిరుగుతూ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత పెరిగిన నిత్యవసర నరుకులు వ్యత్యాసాన్ని వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ప్రచారం చేస్తూ పంపిణీ చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పన్నుల భారంతో పేద మధ్యతరగతి కుటుంబాలను బాదుడే బాదుడుకు గురిచేస్తూ దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం రాత్రి జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమానికి హాజరైన అన్నం నాగబాబు, చింతా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారం మోపి దోపిడీ చేస్తున్నారని, పేద ప్రజలు జీవనం కష్టతరంగా మారిందని, అండగా నిలిచి ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు, ఆర్టీసీ చార్జీల పెంపుతో ప్రజల జేబులు కాళీ చేయడమే కాక, చివరకు లబ్ధిదారుల పెన్షన్‌లో చెత్త పన్ను మినహాయించుకొని జగన్‌రెడ్డి ప్రభుత్వం దోపిడీ చేస్తుందన్నారు. మాయ మాటలతో ఎమ్మెల్యే చేస్తున్న మోసాన్ని ప్రజలు గమనించారని, రానున్న ఎన్నికలలో సరైన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారా అని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సిసి రోడ్లు, ప్రజలకు మౌలిక సదుపాయాలు, కష్టమొచ్చిన కుటుంబాలను ఆదుకోవడం జరిగిందన్నారు. ప్రజలపై పన్నులు బారాన్ని వేసిన, ఈ చేతకాని ప్రభుత్వాన్ని సాగనంపాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి గుంటూరు పార్లమెంటరీ తెలుగు యువత అధికార ప్రతినిధి కందుల నాగార్జున 11వ వార్డ్ మాజీ కౌన్సిలర్ జంజనం శ్రీనివాసరావు, 11వ వార్డు పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కార్యంపొడి శివరామకృష్ణ, పొట్లబత్తుల దుర్గాప్రసాద్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని, పట్టణ కార్యనిర్వహణ కార్యదర్శులు భైరబోయిన శ్రీనివాసరావు, నల్లగొండ పరమేశ్వర రావు, నియోజవర్గ టిఎన్టియుసి కార్యదర్శి మోడీ తిరపతయ్య, పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింహాద్రి రామారావు, కార్యదర్శి వనమా సురేషు, నియోజకవర్గ బీసీ సెల్ మీడియా కోఆర్డినేటర్ బూదాటి శ్రీనివానరావు ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇట్టా ప్రసాద్ ,దివి పిచ్చయ్య, ఆరో వార్డ్ కార్యదర్శులు తాడిబోయిన వెంకటేశ్వరరావు, 14వ వార్డు అధ్యక్షులు కొల్లి వేణుబాబు, 28 వ వార్డు ప్రధాన కార్యదర్శి కోప్పూరి రాంబాబు, 11వ వార్డు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు దామర్ల పరమేష్, అవ్వారు శివకుమార్, షేక్ యాకోబ్, మల్లూరి శ్రీనివాసరావు, జె శ్రీనివాసరావు, కొల్లి శివాజీ, అవ్వారు ప్రసాదు, పదం ప్రసాదు, జంజనం చంద్రశేఖర్, కొమ్మూరి శ్రీనివాసరావు, గండే వెంకటేశ్వరావు, జంజనం ఇమ్మానుయేలు, వై. యేసు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల్లో చైతన్యం కోసమే మాటామంతీ!

## రాపూరు మండలంలో తెలుగుమహిళల పర్యటన

వెంకటగిరి (చైతన్యరథం), నవంబర్ 19: రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత పిలుపు మేరకు వెంకటగిరి నియోజకవర్గం రాపూరు మండలంలో తెలుగుమహిళలు మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. రాపూరు మండల పార్టీ అధ్యక్షులు దండోలు వెంకటేశ్వర్లు, మండల మహిళా అధ్యక్షురాలు రవణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి పార్లమెంట్ తెలుగుమహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష, అతిధులుగా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కర్నాటి వరలక్ష్మి, రాష్ట్ర మహిళా కార్యదర్శి తుపాకుల కన్నెమ్మ విచ్చేశారు. రాపూరు మండలంలోని చెల్లటూరు పంచాయతీ, ఆదురుపల్లి పంచాయితీ, సంక్రాంతి పల్లి పంచాయతీల లో తిరుగుతూ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ఆయా గ్రామాల మహిళలతో మాటమాంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కండలేరుడ్యామ్ చుట్టూ 21గ్రామాల్లోకి మత్స్యకార కుటుంబాలు జీవనం గడుపుతున్నారని అన్నారు. రోజు గడవాలంటే డ్యామ్ లో చేపలవేటే వీరి వృత్తి అని, అటువంటి వారి నోరు కొడుతూ వైసీపీ నాయకులు డ్యామ్ ని ప్రైవేటీకరణ చేస్తూ వేలం వేయడానికి సన్నాహాలు చేయడాన్ని తెలుగు మహిళలు తీవ్రంగా ఖండించారు. సామాన్యులకు కనీసం పంచదార కందిపప్పు ఇవ్వలేని అసమర్థ సర్కారు వైసిపి ప్రభుత్వం అంటూ నష్టపోతున్న మత్స్యకారులకు బాసటగా నిలిచారు. కండలేరు డ్యామ్‌చుట్టూ ప్రక్క నివాసముంటున్న ఎస్సీ ఎస్టీ కుటుంబాల స్థితిగతులను తెలుసుకొని, వారి స్థితి గతులను పరిశీలించారు. డ్యామ్ చుట్టు ప్రక్కల గ్రామాల అభివృద్ధి చేయకుండా ప్రభుత్వం వారు తీర ప్రజల రక్షణను గాలికి వదిలేసారని అన్నారు. అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే ఇప్పటివరకూ గ్రామ ప్రజల వద్దకు రాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు. పేదలకు జగనన్న కాలనీలలో పూర్తిస్థాయి ఇంటి నిర్మాణాలు చేసి అందిస్తామని చెప్పిన ప్రభుత్వం.. ఇప్పుడు మీరే ఇల్లు కట్టుకోవాలని నిరుపేదలను నట్టేట ముంచటం దుర్మార్గపు చర్యని ఎద్దేవా చేశారు. కనీసం పేదవాడికి నిత్యవసరాలైన కందిపప్పు, పంచదార కూడా ఇవ్వలేని దిగజారిన స్థితిలో ప్రస్తుతం ప్రభుత్వం ఉందని తెలుగుమహాళలు దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ప్రస్తుతం మద్యాన్నే ఆదాయ వనరుగా మార్చుకున్నారని తెలిపారు. నిత్యవసర వస్తువులు,విద్యుత్ ధరల అమాంతంగా పెంచి సామాన్యుల జీవితాన్ని కుంటుపరిచే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజలను చైతన్య పరిచేందుకే ఈమాటమంతీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు సుగుణమ్మ,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి బిట్రగుంట గీతరెడ్డి, అధికార ప్రతినిధి బుద్ది విజయలక్ష్మి,నియోజకవర్గ ప్రధానకార్యదర్శి గుత్తా ప్రమీల, రాపూరు మండల నాయకురాళ్ళు సుమతి, నువ్వుల రామలక్ష్మి, రజని,చెల్లటూరు పంచాయతీ నాయకురాలు బక్కా లక్ష్మి,పార్టీ ముఖ్యనాయకులు రాఘవరెడ్డి,శివరామకృష్ణ,పచ్చిగల రత్నం,ఎస్‌కె ముక్తర్,నీలం పూర్ణ చంద్రారెడ్డి,పత్తిపాటి రాజశేఖర్,ఎలకచర్ల భీమయ్య, నీలం లక్ష్మణరెడ్డి,బక్కా శంకర్,శ్రీహరి,ఉదయగిరి చెంచయ్య, కందుకూరు పెంచలయ్య,చెంచుకృష్ణ, సర్పంచ్ జంగమనాయుడు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైంది ఏంటి మహానటి?




Vidadala Rajini: ఆరోగ్య రంగానికి వైఎస్సార్ పునాది వేస్తే.. జగన్ మెరుగుపరిచారు

Abdul khadar 4 weeks ago





telugu.abplive.com

abp LIVE

హోమ్ › ఆంధ్రప్రదేశ్ › Kodali Nani In Apollo : అపోలో ఆస్పత్రి

Kodali Nani In Apollo : అపోలో ఆస్పత్రిలో కొడాలి నాని - కిడ్నీ సమస్యకు ఆపరేషన్ !

ABP Desam

Updated at: 19 Nov 2022 12:57 PM (IST)



## మెరుగా తొక్కా?

మీమీద నమ్మకం లేక హైదరాబాద్ అపోలో పారిపోయాడు మీ బూతుల మంత్రి

# జైలు-బెయిల్ పార్టీ క్రిమినల్ తెలివితేటలు

ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన,
విజయసాయి రెడ్డి అల్లుడు సోదరుడికి
మళ్ళీ ఆంధ్రా క్రికెట్
అసోసియేషన్ అధ్యక్ష పదవి..

అల్లుడు రోహిత్ రెడ్డికి
ఉపాధ్యక్ష పదవి...

## చిప్ప కూడు తిని, కండీషనల్ బెయిల్‌పై బయట ఉన్నోడే సియం అయితే,

## నా అల్లుడికి ఏమి తక్కువ అని ఏ2 అనుకున్నాడేమో..



# అంతా..వ్యూహాత్మకమే!

- ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ 'ఎపెక్స్ కౌన్సిల్' ఎన్నిక ఏకగ్రీవమే
- అధ్యక్షుడిగా మళ్లీ పి.శరత్‌చంద్రారెడ్డి
- ఉపాధ్యక్షుడిగా విజయసాయిరెడ్డి అల్లుడు
- డిసెంబరు 3న అధికారిక ప్రకటన

## ఊహాగానాలు ఉన్నా..

## విజయసాయిరెడ్డి మార్కు ప్రస్తుతం

